ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శని వారం, డిసెంబర్ 11, 2010

పదమూడవ సమావేశము, సంపుటము **VII**, నంబరు. 2

వికృతి నామ సం. మార్గశిర శు. 6

**SATURDAY, THE 11TH DECEMBER, 2010**

**THIRTEENTH SESSION, VOLUME VII, NO.2**

**20 AGRAHAYAN, 1932 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ చైర్మన్** | ః | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **సంయుక్త కార్యదర్శి** | ః | శ్రీ పి. సత్యనారాయణ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
**శని వారం, డిసెంబరు 11, 2010**

విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
   విషయం : వాయిదా తీర్మానాల ననుమతి గురించి

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు

**2010,** డిసెంబరు **11**వ తేది, శని వారం

పదమూడవ సమావేశపు రెండవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

– – –

## సభా కార్యక్రమం – వాయిదా తీర్మానాల అనుమతి గురించి

Mr. Chairman: Now, Question Hour.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు (అసెంబ్లీ) : అధ్యక్షా, చాలా మంది విద్యార్థుల మీద కేసులు పెట్టారు. Yesterday also you have promised.

Mr. Chairman: Home Minister is coming, I got the information she is coming to make a statement.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, మరొకసారి చెప్పిస్తే మాకు ఇబ్బంది ఉండదు. Otherwise, మీ టైం వేస్ట్ చేస్తున్నట్లు అనిపిస్తుంది.

Mr. Chairman: Now, Home Minister is coming.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, మధ్యాహ్నం చెప్పిస్తారా?

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : అధ్యక్షా, కంట్రాక్టు లెక్చరర్ల అంశం చాలా సీరియస్‌గా ఉంది కాబట్టి దానిపై వాయిదా తీర్మానాన్ని ఇచ్చాం. దాదాపు తొమ్మిది వేల మంది కంట్రాక్టు లెక్చరర్లు రాష్ట్రంలో పని చేస్తున్నారు. వారు కోరుతున్న వాటిల్లో మూడు ప్రధానమైన డిమాండ్లు ఉన్నాయి. వారికి నెలకు రూ.7,500లు మాత్రమే జీతం ఇస్తున్నారు. వీరందరికి టైం స్కేల్ వేతనం ఇవ్వాలనేది మొదటి ప్రధానమైన డిమాండ్. సర్వీసు రెగ్యులరైజేషన్ చేయాలనేది రెండవ డిమాండ్. మహిళా కంట్రాక్టు లెక్చరర్లకు ప్రసూతి సెలవులు 180 రోజులు ఇవ్వాలనేది మూడవ డిమాండ్. ఈ మూడు అంశాలు ప్రధానంగా ఉన్నాయి. నెలకు రూ.7500లు నుండి రూ.8,000ల వేతనంతో ఇప్పటి పరిస్థితులలో బ్రతకడం చాలా కష్టం. గౌరవ సభ్యులు శర్మ గారు ఈ విషయంపై నిన్నటి నుండి ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఇష్యూ చాలా సీరియస్‌గా ఉంది. శర్మ గారు నిన్న సభలో మాట్లాడుతూ, ఈ సమస్య పరిష్కారం చేయమని విజ్ఞప్తి చేసి వెళ్లారు. చాలా కాలం నుండి ఈ సమస్య పెండింగులో ఉంది కాబట్టి సంబంధిత మంత్రి గారితో ఒక జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి తమరు చొరవ చూపించాలని కోరుతున్నాను.

(శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడడానికి అనుమతించాలని తన స్థానంలో నిలబడ్డారు) .

మిస్టర్ ఛైర్మన్ : లక్ష్మణరావు గారూ, మంత్రి గారు అక్కడ కూర్చొని నిన్న మీతో మాట్లాడుతున్నారు. The Concerned Minister was taking yesterday, I think ½ hour it took sub committee what happened.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, మేమందరం రిక్వెస్ట్ చేసేది సమస్యను పరిష్కరించమని.

Mr. Chairman: Let the Minister come we will talk

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, ఇది ముఖ్యమైన అంశం కాబట్టి టైం వేస్ట్ కాకుండా చూడండి.

మిస్టర్ ఛైర్మన్ : ( రామిరెడ్డి గారిని ఉద్దేశించి) అలాగే.

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, ఈ రోజైనా మంత్రి గారి చేత ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారు వస్తారు. మాట్లాడతారు. Now Question Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఎస్.ఇ.జెడ్‌లలో రిజర్వేషన్ల అమలు

ప్రశ్న నెం. 1 (4551)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్) : గౌరవనీయులైన భారీ పరిశ్రమలు, వాణిజ్యం, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న సెజ్‌లు, పారిశ్రామిక ఎస్టేట్‌లలో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలకు రిజర్వేషన్లను అమలు పరచడం జరుగుతున్నదా?

ఆ) లేనట్లయితే, దానికి గల కారణాలేమిటి?

భారీ పరిశ్రమలు,చక్కెర, వాణజ్యం, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి (డా. జె. గీతారెడ్డి):

అ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పారిశ్రామిక విధానం ప్రకారం, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగలకు చెందిన ఔత్సాహక పారిశ్రామిక వేత్తల ప్రయోజనం కోసం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఎపిఐఐసి) క్రింది వాటిని అమలుపరుస్తున్నది.

1. కొత్త పారిశ్రామిక పార్కులన్నింటిలోను మొత్తం ప్లాట్లలో 16.2 శాతాన్ని షెడ్యూల్డు కులాల వారికి, మొత్తం ప్లాట్లలో 6 శాతాన్ని షెడ్యూలు తెగల వారికి చెందిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కేటాయించబడుతుంది. ప్రస్తుతమున్న పారిశ్రామిక ప్లాట్లలో వారికి ప్రాధాన్యతా కేటాయింపులను పరిశీలించడమవుతుంది.

2. షెడ్యూలు కులాల, షెడ్యూలు తెగల ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు చెందిన కేటాయింపుదారులకు గరిష్టంగా రూ.10.00లక్షల మొత్తానికి లోబడి భూమి విలువలో 33 1/3 శాతం తగ్గింపును అందించడమవుతుంది.

2005 సెజ్ చట్టం ప్రకారం ప్రత్యేక ఆర్థిక జోన్లలో షెడ్యూల్డు కులాల/ షెడ్యూల్డు తెగల/ వెనుకబడిన తరగతుల ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్లాట్లు/భూములలో ఎటువంటి రిజర్వేషన్లను కల్పించలేదు. అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ అభివృద్ధి చేసిన ప్రత్యేక ఆర్థిక జోన్ల విషయంలో షెడ్యూల్డు కులాల/ తెగల ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రాధాన్యత కేటాయింపు విధానానికి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ కట్టుబడి ఉంది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం తరపున ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్లు ఉన్నందున వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు కల్పించే ప్రస్తావన రాదు. కాని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలలో వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ కల్పిస్తోంది. అదే విధంగా, ఎస్ఈజెడ్‌లలో కూడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నప్పుడు, వెనుకబడిన తరగతుల వారు కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలనే కాంక్షతో బీసీలకు రిజర్వేషన్ ఇచ్చే అవకాశం ఉందా లేదా? వెనుకబడిన తరగుతుల వారిని కూడా కన్సిడర్ చేయమని రిక్వెస్ట్ చేస్తున్నాను.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, రాధాకృష్ణయ్య గారి రిక్వెస్ట్‌ను మనం అర్థం చేసుకోవచ్చు. వారు అడగడం సమంజసం గానే ఉంది. వారు అడిగిన అంశాన్ని గురించి గతంలో రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించ లేదు. ఇప్పుడు గౌరవ సభ్యులు అడిగిన దానిని తప్పకుండా పరిశీలిస్తాం.

శ్రీ బూదాటి రాధకృష్ణయ్య : అధ్యక్షా, కృతజ్ఞతలు.

శ్రీ బి. వెంకటేశ్వర్లు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఈరోజు స్థానిక సంస్థలలో కూడా బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలోను, దేశంలోను బీసీల జనాభా దాదాపు 60 శాతం వరకు ఉన్నా కూడా, బీసీలకు సరైన ప్రాతినిధ్యం లభించడం లేదు. కేంద్రంలో ఓబీసీల రిజర్వేషన్ల గురించి ఎన్ని మీటింగులు పెట్టినా అక్కడ సాధ్యం కావడం లేదు. అంటే ఈరోజు బీసీల పట్ల నిర్లక్ష్యం కన పడుతోంది. గత సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య గారు ఉన్నప్పుడు కూడా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఎస్ఈజెడ్‌లలో కేటాయింపుల విధానం ఉంది కాబట్టి, 33 శాతం బీసీల రిజర్వేషన్ తప్పనిసరిగా ఉండే విధంగా, అదే విధంగా, పురుషులకు మహిళలకు తగిన విధంగా కేటాయించడానికి తగు చర్యలు ప్రభుత్వం తీసుకోవచ్చు. ఇది రాష్ట్ర ప్రభుత్వం చేతిలోనే ఉంది కాబట్టి, తప్పనిసరిగా బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య (వరంగల్, నల్గొండ, ఖమ్మం) ః అధ్యక్షా, పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం వసతి కలిగించడం అనేది హర్షణీయమే. కాని, ఆ పారిశ్రామిక వేత్తలు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ఏమైనా ఉద్యోగవకాశాలు కల్పిస్తున్నారా? ఎంత వరకు కల్పిస్తున్నారనే విషయాన్ని ప్రభుత్వం చూచుకుంటుందా లేదా? అని అడుగుతున్నాను.

ఉ.10.10

శ్రీ కె. ఆర్. ఆమోస్ (అసెంబ్లీ) ః అధ్యక్షా, ఇది ఎస్సీ, ఎస్టీ, బిసిల గురించి అడిగిన ప్రశ్న. బిసిలకు సరైన ప్రాతినిధ్యం ఉందా లేదా అనేది చర్చకు వచ్చింది. ఎస్సీ, ఎస్టీలను కూడా పరిగణనలోకి తీసుకోవలసిందిగా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) ః ఎస్ ఈ జడ్ లకు కొన్ని లక్షల ఎకరాల భూమిని కేటాయించిన క్రమంలో, సరైన పద్ధతిలో ఎవరైనా అప్లై చేసుకుంటే, అనేక కారణాలు చెప్పి వారి అప్లికేషన్లను రిజెక్ట్ చేయడం జరుగుతోంది. మా అభ్యర్థన ఏమిటంటే ఎస్ఈజడ్‌లలో అనేకమైన అంశాలలో దళితులకు ఉపాధి అవకాశాలు కల్పించవలసిన అవసరం ఉంది. **My mention is why you don't consider the applications?. There so many people are applied**. కానీ ఎందుకనో నెగ్లెక్ట్ చేశారు. వీళ్లకు వాటా లేకుండా మనం ఎస్ఈ జడ్‌లను ఊహించగలమా? దీనిపై మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాము.

డా. జె. గీతారెడ్డి ః అధ్యక్షా, మన ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో బలహీన వర్గాలకు సహాయ పడాలని 2007 ఎగ్జిస్టింగ్ పాలసీలో మార్పు తెచ్చి ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పారిశ్రామిక వేత్తలకు రాయితీలను ఇంకా ఎక్కువ కల్పించడం జరిగింది. ఇది గౌరవ సభ్యులందరికి తెలియాలని నేను కొంచెం వివరంగా చెబుతున్నాను. చాలా మంది సభ్యులు ఈ అంశం లేవనెత్తారు. APIIC లాండ్ అలాట్‌మెంట్ ఇస్తుంది. లాండ్ ఎలాట్‌మెంట్ ఇచ్చినప్పుడు తప్పనిసరిగా లోకల్‌గా ఉండే వాళ్లకు ఎంప్లాయిమెంట్ ఇవ్వమని చెప్పవలసిన అవసరం ఉంది. అలాంటివి జరగనప్పుడు, సాధారణంగా లోకల్ లీడర్స్ ఇన్‌వాల్వ్ అవ్వాలి. We insist that they should take local people అయితే మరొక సభ్యులు ఎన్ని అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని అడిగారు, అందుకు సమాధానంగా, మాకు ఉన్న సమాచారం మేరకు మామూలుగా ఇండస్ట్రియల్ పార్కులకు సంబంధించి దరఖాస్తులు వస్తున్నాయి గానీ, ఎస్ఈజడ్‌లలో మాత్రం ఇంతవరకూ ఒక్క అప్లికేషన్ కూడా పెండింగ్ లేదు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఒక అవగాహనా సదస్సును పెట్టవలసిందిగా అధికారులకు చెప్పడం జరిగింది. మన రాష్ట్రానికి మొత్తం 73 నోటిఫైడ్ ఎస్ఈ జడ్‌లు ఉంటే, ఏపిఐఐసి కింద 17 ఉన్నాయి. ఈ 17 ఎస్ఈజడ్‌లలోనే మేము అప్లికేషన్లను కన్సిడర్ చెయ్యగలుగుతాము. గౌరవ ప్రజా ప్రతినిధులకు నా రిక్వెస్ట్ ఏమిటంటే, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించి, కొత్త పాలసీలలో వచ్చిన మార్పులను సభద్వారా తెలియచేసినట్లయితే గౌరవ సభ్యులు వారి పరిధిలో ఉన్న ఔత్సాహికులకు తెలియచేయడం జరుగుతుందని నేను కొంత వివరంగా చెబుతున్నాను. 2007-08 లో ఎస్సీ, ఎస్టీలకు ఇరవై శాతం ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ ఉండేది. దాని లిమిట్ రూ. ఇరవై లక్షలు ఉండేది. కానీ 2007-08 పాలసీలో కొన్ని మార్పులు చేయడం జరిగింది. అందులో మైక్రో మరియు స్మాల్ ఫైనాన్స్‌లకు 35 శాతం ఇన్వెస్ట్‌మెంట్‌ను రూ. 50 లక్షలకు పెంచడం జరిగింది. So there

is a big jump sir 20% to 35% and from Rs.20 lakhs to Rs.50 lakhs to SSI Units. దీనిని గమనించాలని కోరుతున్నాను. 2007కి ముందు 25 శాతం ఇన్వెస్ట్‌మెంట్ లిమిట్ సబ్సిడీ ఉండేది, ఇది ఎస్సీ, ఎస్టీ, విమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌కి నలభై శాతం ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ చేయడం జరిగింది. స్మాల్ స్కేల్ ఎస్సీ ఎస్టీ లకు మరో అయిదు శాతం కలిపి నలభై అయిదు శాతం పెంచడం జరిగింది. ఈ విధంగా ఇంకొక పాలసీ ఇది బేసిక్‌గా స్మాల్‌స్కేల్, టైనీ ఉంటాయి. We are covering it under the National Equity Fund Scheme of Government of India. షెడ్యూల్డ్ ఏరియాలలో ఇండస్ట్రీ పెట్టే వారికి గతంలో వ్యాట్ పై ఇరవై అయిదు శాతం రీయంబర్సుమెంట్ ఉండేది. తరువాత యాభై శాతం ఇవ్వడం జరిగింది. 2010 -15 పాలసీ ప్రకారం మైక్రో యూనిట్స్‌కు నూరు శాతం పెంచడం జరిగింది. వ్యాట్ మీద స్మాల్ యూనిట్స్‌కు 15 శాతం, మీడియం మరియు లార్జ్ యూనిట్స్‌కు 25 శాతం రిబేట్ ఇవ్వడం జరుగుతుంది. 25% rebate on land cost upto Rs. 5 lakhs but now 25 to 33 1/3rd % land cost limit upto Rs. 5 lakhs of Industrialist areas 2007-10, present 2010-15 policy దానిని రూ. అయిదు లక్షలనుండి పది లక్షలకు పెంచడం జరిగింది. దీనిపై ఐఐడిఎఫ్ ఉంటుంది. మైక్రో 50 శాతం వరకూ సీలింగ్ ఉంటుంది Upto Rs.1.00 Crore we have given.

MR. CHAIRMAN: This is a question hour, whatever you got the information you please circulate to the members.

DR. J. GEETA REDDY: These are the essential points that they should remember, so that they can get the S.C. S.T entrepreneurs. Thank you.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : మంత్రిగారు ఇంతవరకూ ఎస్సీ, ఎస్టీల గురించి వివరంగా చెప్పారు, అదే విధంగా వెనుకబడిన తరగతుల వారి గురించి కూడా స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను.

డా. జె. గీతా రెడ్డి : బిసిలకు ఇంతవరకూ మేము చెయ్యలేదు. తప్పనిసరిగా పరిశీలిస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలలో ప్రాధాన్యత ఇస్తున్నారా లేదా?

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : ఎస్‌ఈజెడ్‌లకు గానీ పరిశ్రమలకు కానీ ల్యాండ్ అలాట్‌మెంట్ ప్రధానమైనది. ప్రభుత్వ భూమిని ఇవ్వడం ఒక భాగమైతే, ప్రైవేటు భూములను ఎక్కువగా ఎక్వైర్ చెయ్యడం జరుగుతోంది. వాటిలో ఆర్ ఆర్ ప్యాకేజీ ప్రకారం కొన్ని జీవోలు జారీ చేశారు. అయితే ఆ జీవోలలో ల్యాండ్ లూజర్స్‌కి అక్కడ ఉన్నటువంటి ఉద్యోగాలలో ప్రయారిటీ ఇవ్వాలని లేదు. రెండవది ప్రాజెక్ట్ ఎఫెక్టెడ్ ప్రజలకు గానీ, రైతులకు గానీ, బెనిఫిషరీలకు గానీ సెకండ్ ప్రయారిటీ ఇవ్వాలి. అది అందులో ఇవ్వలేదు. వారికి ఉద్యోగాలు ఇవ్వాలనే ప్రొవిజన్ లేదు.

10.20

ఇక మూడవది, స్థానిక ప్రజలకు ఉద్యోగాలలో అవకాశాలు ఇవ్వకుండా, ఇతర రాష్ట్రాల నుంచి మనుషులను తెప్పించుకునే పరిస్థితి ఉంటోంది. స్థానికులకు కూలి పని చేసుకునే ఉద్యోగాలు తప్ప, మిగిలినటువంటి ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితులు అక్కడ కనిపించడం లేదు. కాబట్టి ఈ మూడు తరగతుల వారికి ఉద్యోగాలు ఇవ్వడంలో మొదటి ప్రయారిటీ ఇచ్చేవిధంగా ఆర్.ఆర్. ప్యాకేజీలో తగినటువంటి ప్రొవిజన్ కల్పిస్తారా? అయితే, ఇందులో వీళ్లు కొన్ని ఎగ్రిమెంట్లు చేసుకుంటారు, అదేవిధంగా భవిష్యత్తులో ఎగ్రిమెంట్లు చేసుకునేటప్పుడు ఎంప్లాయ్‌మెంట్ ప్రొవిజన్‌ను కూడా కల్పించాలి.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, దాడి వీరభద్రరావు గారు చాలా ముఖ్యమైన పాయింట్లు చెప్పారు. వారికి మీ ద్వారా చెప్పేదేమిటంటే, తప్పకుండా we will try to discuss with the entrepreneurs మా దగ్గర ఎవరైతే లాండ్లు తీసుకుంటారో, తప్పకుండా, అగ్రిమెంట్లు జరిగేటప్పుడు వాళ్ళతో మాట్లాడతాము. జాబ్స్ కూడా ఎక్కువగా అక్కడ ఉన్న స్థానికులకే ఇచ్చే అవకాశం ఉంది. వీటికి సంబంధించి తప్పకుండా జాగ్రత్తలు తీసుకుంటాము. We will definitely try to do our level best.

శ్రీ దాడి వీరభద్ర రావు : ఆర్ ఆర్ ప్యాకేజ్‌లో కొన్ని జీవోలు ఇష్యూ చేశారు. ఆ జీవోలలో కొన్ని అమెండ్‌మెంట్లు తీసుకురావాలి. అవి తీసుకువస్తే తప్ప, వాటికి శాన్‌క్టిటీ ఉండదు.

Dr. J. Geetha Reddy: Exactly. You have made a good suggestion ఆర్.ఆర్. ప్యాకేజ్‌లోనే, ఆ అగ్రిమెంట్‌లోనే ఇది తెచ్చే ప్రయత్నం తప్పకుండా చేస్తాము we will discuss.

MR. CHAIRMAN: Yesterday, I got one message from the Member of House of Commons. One Mr. Jayandra Sharma and Veerendra Sharma came from London. They want to meet you and some Industrialists for establishment of Industries in India. He is a Member of House of Commons, elected from London.

Dr. J. Geetha Reddy: O.K. Sir, I will get the details from your office and will fix a time to meet.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : సర్, అసెంబ్లీలో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని స్పీకర్‌గారు చెప్పారు. మీరు పర్మిషన్ ఇస్తే, 7, 8 ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు చెప్పవలసి ఉంది. మీరు అనుమతిస్తే, ఇప్పుడు వాటికి సమాధానం చెపుతాను, లేకపోతే అసెంబ్లీలో స్టేట్‌మెంట్ అయిపోయిన తరువాత చెపుతాను. అక్కడ టైం ఇచ్చేసి ఉన్నాను.

MR. CHAIRMAN: Now, Question No. 7.

## జాతీయ పోలీసు కమీషన్ సిఫారసులు

ప్రశ్న నెం. 7 (4721)

సర్వశ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి (గుంటూరు) :

కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లీ), ఎస్. జగదీశ్వర్ రెడ్డి (మహబూబ్ నగర్) :

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) జాతీయ పోలీస్ కమీషన్ చేసిన సిఫారసుల వివరాలు; మన రాష్ట్రంలో తదనుగుణంగా అమలు చేసిన సిఫారసులు ఏమిటి;

ఆ) తమిళనాడు లాంటి పొరుగు రాష్ట్రాల మాదిరిగా రిక్రూట్‌మెంట్ విధానాలలో మార్పులు తీసుకొని రావడంలో గల ఇబ్బందులేమిటి;

ఇ) స్టేషన్ హౌస్ అధికారుల పదవుల కోసం పదోన్నతుల శాతాన్ని పెంచడానికి నేరు నియామకాల శాతాన్ని తగ్గించేందుకు ఏదేని ప్రతిపాదన వుందా;

ఈ) పోలీస్ సిబ్బంది నైతిక స్థితిని మెరుగుపర్చడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

హోం శాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి)

అ) జాతీయ పోలీసు కమీషన్ పోలీస్ పరిపాలన పై 8 నివేదికలలో 349 సిఫారసులను చేసింది. 349 సిఫారసులలో, 304 సిఫారసులను ఇదివరకే అమలు చేయడమయింది. 30 సిఫారసులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి, 12 సిఫారసులు ఇతర శాఖలకు సంబంధించినవి, 3 సిఫారసులు శాఖలో పెండింగ్‌లో ఉన్నాయి.

ఆ) ప్రస్తుత నియామక విధానం పూర్తిగా నిష్పక్షపాతంగాను, పారదర్శకంగాను వుండి బయటి ఒత్తిళ్ల ప్రమేయం లేకుండా వున్నందున తమిళనాడు రాష్ట్రం అనుసరిస్తున్న వ్యవస్థ మాదిరిగా ఏదేని మార్పును ప్రభుత్వం యోచించడం లేదు.

ఇ) లేదండీ.

ఈ) వివరాలు సభాసమక్షంలో ఉంచడమయింది.

**<u>పోలీసు సిబ్బంది నైతిక స్థితిని మెరుగుపర్చడానికి ఈ క్రింది కొన్ని చర్యలను తీసుకోవడమవుతున్నది.</u>**

1. రిక్రూట్‌మెంట్ వ్యవస్థ పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వుండి బయటి ఒత్తిళ్ల ప్రమేయం లేకుండా వుంది.
2. ప్రారంభ నియామక సమయంలోను, సర్వీసు కాలంలో తగిన శిక్షణను ఇవ్వడమవుతున్నది.
3. వ్యక్తిగత ప్రతిభ ఆధారంగా పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిఫారసులపై బదిలీలు, పోస్టింగులను చేయడమవుతున్నది.
4. పోలీసు సిబ్బందిని సన్మానించేటప్పుడు నిష్పక్షపాతమైన విధానాన్ని అవలంబించడమవుతున్నది.
5. పోలీస్ సిబ్బంది వ్యక్తిగత ఫిర్యాదులను పరిష్కరించడానికి, ఆర్డర్లీ రూంలను క్రమం తప్పకుండా సీనియర్ అధికారులు నిర్వహిస్తున్నారు.
6. ప్రతిభావంతులైన పిల్లలకు భద్రత, ఆరోగ్య భద్రత, బీమా, స్కాలర్‌షిప్‌లు వంటి సంక్షేమ పథకాలను అమలు చేయడమవుతున్నది.

7. వివిధ యూనిట్లలో క్రీడలను, వినోద కార్యకలాపాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.
8. తీవ్రవాదుల హింసలో మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ధను కనపర్చడమవుతున్నది.
9. వ్యక్తులు శారీరకంగా ఆరోగ్యంగా ఉండడానికి యూనిట్ అధికారులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలను నిర్వహించడమవుతున్నది.
10. పోలీస్ సిబ్బందికి నైవాసిక గృహాలను ప్రభుత్వం సమకూర్చుతున్నది.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, జాతీయ పోలీస్ కమీషనర్ వారు చేసినటువంటి రికమెండేషన్లలో ఇంకా 30 రికమెండేషన్లు పరిశీలనలోనే ఉన్నాయని చెబుతున్నారు. ఆ పరిశీలనకు ఎంత సమయం పడుతుంది? తరువాత, మిగతా డిపార్టుమెంట్లకు సంబంధించినటువంటి 12 రికమెండేషన్లు ఏ స్థాయిలో ఉన్నాయి? వాటి పరిశీలన ఎక్కడవరకూ ఆగిపోయింది? మిగతా పెండింగులో ఉన్న 3 రికమెండేషన్లను ఎప్పటిలోగా పరిష్కరించగలరని మీ ద్వారా అడుగుతున్నాను. పోలీసు యంత్రాంగం అనేది కేవలం మీట నొక్కితే వెలిగేదో, లేకపోతే ఆరిపోయేదో మాత్రం కాకూడదు. చట్టబద్ధంగా, ఆత్మ గౌరవంతో, ప్రజల రక్షణకోసం పోలీసులు వ్యవహరించాలంటే, అందుకు తగినటువంటి వాతావరణం కల్పించడం ముఖ్యం. మంచికి గౌరవం, గుర్తింపు ఇవ్వడం, చెడును శిక్షించే ఏర్పాట్లు చేయడం మన బాధ్యతలు. అందుకు తగినటువంటి వ్యవస్థాగత మార్పులు లేకుండా, పోలీసులను నిందించడం అనేది అవివేకం. వారు మంచి చేయగలరు, చెడును నివారించకుండా చూస్తూ ఉండగలరు. అదేవిధంగా నిజాయితీని, చట్టాన్ని కూడా నిలబెట్టగలరు కూడా. అందువలన సమాజానికి కావలసినటువంటి మార్పు రావాలంటే, తగినటువంటి సంస్థాగత సంస్కరణలు ఎంతో ముఖ్యం. పోలీసు సంస్కరణలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కమీషన్లు వేశాయి. పద్మనాభయ్య కమిటీ దగ్గర నుంచి జాతీయ మానవ హక్కుల సంఘం వరకూ వేసింది. కానీ, వీటిని మనం కేవలం రికమెండేషన్లు ఆమోదించాము అంటున్నాము, కానీ అమలులో ఎంతవరకూ మనం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాము అనేది ఆలోచించవలసిన అవసరం ఉన్నది. దాని గురించి ఎన్నైతే రికమెండేషన్లు ఉన్నాయో, వాటి మీద ఏమైనా పునఃపరిశీలన చేసి, ఫలితాలకు సంబంధించిన నివేదికలను ఏమైనా తెప్పించారా? వ్యవస్థపై ప్రశ్నలు వచ్చినప్పుడు పాలకవర్గాలు కమిటీలోని సిఫారసులు అమలు చేశాయా? ఎందుకంటే, ఇప్పుడు మనం చూస్తున్న రాష్ట్ర డిజీపి పోలీసు నియామకం, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్యానల్ ద్వారా జరగాలి. కానీ, అది జరిగినట్లు కనపడడం లేదు. ఇలాంటి కొన్ని రికమెండేషన్లను మనం ఎప్పటిలోగా పూర్తిచేస్తాము? తరువాత, తమిళనాడులో పోలీసు రిక్రూట్‌మెంట్‌లో కానిస్టేబుల్స్ నియామకాలలో, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులలో కానీ, సివిల్ పోలీసు, స్పెషల్ పోలీసులలో అన్నింటిలోనూ ఒకటే రిక్రూట్‌మెంట్ ఉంటుంది. కానీ, మనకు ఇక్కడ మూడు రిక్రూట్‌మెంట్లు జరుగుతాయి. సివిల్ పోలీసులకు, ఆర్మ్డ్ పోలీసులకు, అలాగే స్పెషల్ పోలీసులకు సెపరేట్‌గా నియామకాలు జరుగుతాయి. మళ్ళీ సివిల్ పోలీసులలోకి రావాలంటే, దానికి ఒక కోటా నిర్ణయించారు. ఆ కోటా ప్రకారం రావాలంటే, పెద్ద ఒత్తిడి జరుగుతోంది. సివిల్ పోలీసులలోకి వెళ్ళాలని...

మిస్టర్ చైర్మన్ : కృష్ణారెడ్డి గారు ఇది డిబేటా లేకపోతే సెమినారా?

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : సర్, డిబేట్ కాదండీ, ప్రస్తుతం ప్రశ్నకు సంబంధించి, గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో 'లేదండీ' అన్న దానికి సంబంధించి, సాధ్యాసాధ్యాలను పరిశీలించమని కోరుతున్నాం. అలాగే పోలీసు వ్యవస్థలో మోటివేషన్ రావాలంటే, క్రిందస్థాయి నుంచి పై స్థాయిలో కొంతమేరకే ప్రమోటర్స్‌కు సంబంధించి రిజర్వేషన్ ఉంది, దానిని ఏమైనా పెంచేటటువంటి పరిశీలన ప్రభుత్వం ముందర ఉందా?

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లుగా కింది స్థాయి ఉద్యోగులను ప్రమోట్ చేసే విషయంలో, ఆ అవకాశం లేదనే మాట హోం మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు మన రాష్ట్రంలో చూసినట్లయితే, చాలా జిల్లాలకు ఉన్నటువంటి ఎస్.పి.లు గ్రూప్-1 ఆఫీసర్లే ఉన్నారు. వాళ్లు ప్రమోట్ అయ్యి, ఎస్.పి.లు అయినవారు. డైరెక్ట్ ఐ.పి.ఎస్.లు తక్కువగానే ఉన్నారు. ఆ రకమైన అవకాశం గ్రూప్-1 అధికారులకు ఇస్తున్నప్పుడు, క్రింది స్థాయిలో కానిస్టేబుల్ ఉద్యోగాలలో రిక్రూట్ అయినవారు వారు ఇంకా పెద్ద చదువులు చదువుకుని వస్తున్నారు. అటువంటి వారి పర్సంటేజీ పెంచి, వాళ్ళని మరింత ప్రోత్సహిస్తూ, ఎస్.ఐ.లుగా ప్రమోట్ చేసే అవకాశాన్ని గమనించాలని హోం మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, దేశం మొత్తంలో పోలీసు వ్యవస్థపై సమగ్ర సమీక్ష చెయ్యాలని భావించి భారత ప్రభుత్వం 1977లో జాతీయ పోలీసు కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో ఆర్గురు సభ్యులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమీషన్‌కు కొన్ని నియమ నిబంధనలు ఏర్పడ్డాయి. చట్టం అమలు చేసే వ్యవస్థను గానీ, పోలీసుల పని తీరును కానీ, న్యాయంగా, విస్తృతంగా మరియు సమగ్రంగా సమీక్షించి, నివేదికలను ఇవ్వమని కమీషన్‌కు నియమ నిబంధనలు ఇవ్వబడ్డాయి. పోలీసులు అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా, రాజకీయాలు లేక ఇతర ఒత్తిడుల వల్ల మౌఖిక ఆదేశాల వల్ల పోలీసులు దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు కావలసిన చర్యలను, సంస్థాపరమైన నియమాలను, సిఫారసు చేయడానికి, కమీషన్‌కు ఇచ్చిన నియమనిబంధనలు వీటిల్లో అతి ముఖ్యమైన అంశాలు. ఈ కమీషన్ 1978 నుండి పనిచేయడం జరిగింది. 1979 నుంచి 1981 వరకు మొత్తం ఎనిమిది నివేదికలలో 349 రికమెండేషన్లను ఈ క మీషన్ ఇవ్వడం జరిగింది. దాంతో ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా కొన్ని అమలు చేయడం, కొన్ని ప్రాసెస్‌లో ఉండడం, కొన్ని వేరే వాటికి సంబంధించి ఉన్నాయని, మీ ద్వారా సభకు తెలియజేయడం జరిగింది. ఈ కమీషన్ ప్రతిపాదనలు అమలుచెయ్యాలని భారతప్రభుత్వం అన్ని రాష్ట్రాలను కోరుతున్న సమయంలోనే పోలీసు వ్యవస్థపై మరిన్ని కమిటీలను కూడా వేయడం జరిగింది.

ఉ. 10 .30

ఉదాహరణకు ఇందులో 5 కమిటీలు 1998 లో ఏర్పాటుచేశారు. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఆన్ నేషనల్ సెక్యూరిటీ కమిటీని 2001 లో ఏర్పాటుచేశారు. రెండో కమిటీని 1998 లో ఏర్పాటుచేశారు. పద్మనాభయ్య కమిటీని 2000 సం. లోను, మలి మిత్ కమిటీని 2003 లోను, గోరియాకమిటీ ఆఫ్ పోలీస్ ట్రైనింగ్‌ను ఏర్పాటుచేశారు. ఈ పోలీస్ కమీషన్లకు

సంబంధించిన సిఫారసులతోడు, నేషనల్ పోలీస్ కమిటీ చేసిన సిఫారసులతో పాటు ఇతర కమిటీల సిఫారసులను కూడా పరిశీలించేందుకు కేంద్రప్రభుత్వం ప్రత్యేక రెవ్యూ కమిటీ వేసింది. ఆయా కమిటీలు సూచించిన సిఫారసులను సమీక్షించి, 49 సబ్జక్టులుగా విభజించడం జరిగింది. వాటిని అన్ని రాష్ట్రాలు కూడా అమలుచేయాలంటూ, 2005 లో భారతప్రభుత్వం మెమో ఇచ్చారు. కేంద్రప్రభుత్వం ఆమలుచేయాలని చెప్పిన 49 సబ్జక్టులలో15 సబ్జక్టులు అమలుచేయడానికి చర్యలు తీసుకున్నాము. అందులో ఐదు సబ్జక్టులు రాష్ట్రప్రభుత్వం పరిశీలించడం జరుగుతోంది. 12 సబ్జక్టులు ప్రాధమిక పరిశీలనలో ఉన్నాయని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. పోలీసువ్యవస్థలో, పోలీసుల పనితీరు న్యాయంగా విశదంగా ఉండేవిధంగా సమీక్షచేయాలని, ఈ రెకమండేషన్స్ అమలుచేయడానికి రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మనవిచేస్తూ, తమిళనాడుకు సంబంధించిన రిక్రూట్మెంట్స్ గురించి వారు మెన్షన్ చేశారు. తమిళనాడులో సివిల్ పోలీసు కానిస్టేబుల్స్ డైరెక్ట్ రిక్రూట్మెంట్ లేదు. ఐదు సంవత్సరాలు స్పెషల్ పోలీసుగా పనిచేసిన తరువాత సివిల్‌లో తీసుకుంటారు. మనవద్ద సివిల్ కానిస్టేబుల్స్ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ఉంది. తమిళనాడు మెన్షన్ చేస్తున్నారు కాబట్టి తప్పకుండా దానిని పరిశీలించాలని డిజిపికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. మనకంటే వెనులుబాటు ఉండేవిధంగా వారు అక్కడ చేస్తున్నారనుకుంటే దానిని పరిశీలించమని డిజిపిని ఆదేశించడం జరుగుతుంది.

గౌరవసభ్యులు దుర్గేష్ ప్రసాద్‌గారు అడిగిన దానికి, స్టేషన్ ఆఫీసర్స్‌కు సంబంధించిన పోస్టులు 70 శాతం డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా తీసుకుంటున్నాము. 30 శాతం ప్రమోషన్స్ ద్వారా క్రిందిస్థాయి వారికి ప్రమోషన్ ఇచ్చి భర్తీచేయడం జరుగుతోందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ టిజివి కృష్ణారెడ్డి : అధ్యక్షా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలో కొత్త పోలీసు చట్టాలు తయారుచేయడానికిగాను మార్గదర్శకాలను రూపొందించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో అప్పా (ఎపిపిఎ) మాజీ డైరెక్టర్ ఆంజనేయ రెడ్డిగారు రూపకల్పన ముసాయిదా చేసినను అమలుచేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దానిపై చర్చించిన తరువాత అమలుచేయడానికి అవకాశమున్నదని భావించిన దానిని అమలుచేస్తాము.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కేంద్రప్రభుత్వం పోలీస్ రిఫామ్స్ అమలుచేయడానికి రాష్ట్రప్రభుత్వానికి సూచనచేశారు. ప్రధానంగా స్టేట్ లెవెల్ ఎపెక్స్ బాడీని పోలీసు లెవెల్లో ఏర్పాటు చేయాలనేది ప్రముఖమైన రెకమండేషన్. దానిని ఎప్పటివరకు అమలుచేస్తారు? గతంలో హోంమినిస్టరుగా వున్నప్పుడు చాలా ఎక్సర్‌సైజ్ చేశారు. 105 సంవత్సరాల క్రిందటి పోలీసుయాక్ట్ అమలు, సంస్కరణలపై ఆర్ ప్రభాకర రావు కమిటీ వేశారు. దానిపై డ్రాఫ్ట్ కూడా తయారుచేయడం జరిగింది. కొత్త పోలీసుచట్టాన్ని ఫైనలైజ్ చేశారా? చేయకపోతే, ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీమతి పి .సబితా ఇంద్రారెడ్డి ః అధ్యక్షా, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయడమైంది. పోలీసుయాక్ట్‌కు సంబంధించి గతంలో మాజీ మంత్రివర్యులు చేసిన ప్రతిపాదనలు గవర్నమెంట్ పరిశీలనలో ఉన్నాయి. త్వరలోనే రెవ్యూ చేయడం జరుగుతుంది.

## కల్తీ ఎరువుల అమ్మకం

ప్రశ్న నెం. 8 (4881)

సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వర రావు, జల్లి విల్సన్, (అసెంబ్లీ) ఎం. ఎల్ . సిలు

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ కల్తీచేసిన నాసిరకం ఎరువులను విక్రయిస్తున్నారన్న ఆరోపణపై కడప మేయరుపై కేసును నమోదుచేసి, తరువాత కేసును ఉపసంహరించుకొన్న విషయం వాస్తవమేనా ?

ఆ మేయరుకు సంబంధించిన మిక్సింగ్ ప్లాంటును స్వాధీనం చేసుకోవాలని డిమాండు చేస్తూ, ఆందోళన చేస్తున్న ప్రతిపక్ష పార్టీ నాయకులు, స్థానిక రైతులపై తప్పుడు కేసులను నమోదుచేసిన విషయం కూడా వాస్తవమేనా ?

ఇ అయితే, అందుకు గల కారణాలేమిటి ?

శ్రీమతి పి సబితా ఇంద్రారెడ్డి ః హోం శాఖ మంత్రి

అ లేదండీ. కల్తీచేసిన నాసిరకం ఎరువులను విక్రయిస్తున్నారన్న ఆరోపణపై మాజీ కడప మేయరుపై ఎటువంటి కేసును నమోదు చేయలేదు. అయితే, సరైన దస్తావేజులు లేకుండా ఎరువులను రవాణా చేస్తున్నందున పోలీసులు కేసును నమోదు చేయడం జరిగింది. కేసును ఉపసంహరించుకోలేదు. ఆ తరువాత, దానిని వ్యవసాయ శాఖకు బదిలీ చేయడం జరిగింది .

ఆ లేదండీ.

ఇ ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావుః అధ్యక్షా, ప్రభుత్వం ఎక్కడైనా మంచిపని చేస్తే ఆ క్రెడిట్ తీసుకునే పరిస్థితి ఉండాలి . దురదృష్టవశాత్తు, ఈ ప్రభుత్వం ఆ దశలో లేదు.. గజం మిధ్య పలాయనం మిధ్య అన్నట్లుగా ఉంది. సెప్టెంబరు 14న ఎరువులు పట్టుకున్నారు. ఆరు లారీలలో ఉన్న 102 టన్నులు సీజ్ చేశారు. ఎనిమిది మందిపైన కేసులు పెట్టారు . తరువాత ఇంకొక ఐదుగురిని కలిపి 420 క్రింద కూడా కేసు బుక్‌చేశారు . Subsequent thought, బహుశా ఇన్‌ఫ్లుయెన్స్ చేసి ఉంటారు. ఐదుమందిపైన సక్షన్ 420 కింద పెట్టిన కేసులు తప్పించారు . నేను హోం మినిస్టరుగారిని

అడిగేది, మీ ఆన్సర్‌లో లేదండీ అని అయితే, however a case was booked by police for transporting the fertilizer without proper documents. ఇందులో కరప్టెడ్‌కేసులో కొంతమందిని ఇన్‌వాల్వ్ చేసి డైవర్ట్ చేసిన విషయం వాస్తవం కాదా? మీకు ఏమి అవసరం వచ్చిందని అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు? ఇల్లీగల్ ట్రాన్స్‌పోర్టేషన్ జరిగింది. వెయ్యిమంది ప్రజలు ఎదుటే పట్టుకున్నారు. బుక్‌చేసిన కేసు డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఇంకొక ప్రశ్న ఈ సందర్భంగా ప్రజలకు తెలియడానికి అడుగుతున్నాను . ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే అంగీకరించాలని కోరుతున్నాను. బాలాజీ ఫెర్టిలైజర్స్, కడప కంపెనీకి ఎంత సామర్థ్యం ఉంది, లైసెన్స్ ఎవరి పేరుపైన ఉంది? రంగారెడ్డి జిల్లా అంకి రెడ్డి పల్లిలో హరిత మిక్సింగ్ ప్లాంట్ సామర్థ్యం ఎంత? ఎవరి పేరుపైన లైసెన్స్ ఇచ్చారు? దానికి పార్ట్‌నర్స్ ఎవరు? నల్గొండ జిల్లా దామెరచర్లలోని హరిత మిక్సింగ్ ప్లాంట్ సామర్థ్యం ఎంత? ఎవరిపేరు మీద లైసెన్స్ ఇచ్చారు? నాలుగవది, కడపలో మహేశ్వరి మిక్సింగ్ ప్లాంటును ఈ సంవత్సరం సెప్టెంబరులో కొత్తగా ప్రారంభించారు. ఎవరిపేరు మీద దీనికి లైసెన్స్ ఇచ్చారు? దయచేసి వీటి స్వంతదారులు, పార్ట్‌నర్స్ పేర్లు, ఎంత సామర్థ్యానికి పర్మిషన్ ఇచ్చారో చెబుతారా? మీకు ఏమి అధికారం ఉందని, ఎవరి డైరెక్షన్‌తో క్రిమినల్ కేసు పెట్టిన తరువాత దానిని అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీచేసి, ఐదుమందిపై కేసు విత్‌డ్రా చేసిన తరువాత సింపుల్‌గా అక్కడి నుండి అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేశామని అంటున్నారు ? That is your empire. I think, it is derogatory for taking the comments.

శ్రీమతి పి . సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, ఇది అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినది. చట్టపరంగా పోలీసు డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి తీసుకోవలసిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఇది ఒక్క డిపార్ట్‌మెంట్ తీసుకునే యాక్షన్ కాదు. గౌరవసభ్యులు నాలుగయిదు కంపెనీలకు సంబంధించిన డీటెయిల్స్ అడిగారు . వ్యవసాయ శాఖలో ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం ఉండే అవకాశం ఉంది. ఈ కేసుకు సంబంధించి ఆరోజు కడపలో లారీ ఆగివుందని అక్కడి పోలీసు డిపార్ట్‌మెంట్‌కు సమాచారం వచ్చిన తరువాత, కడప అర్బన్ సి.ఐ, ఆ లారీ వున్న ప్రాంతానికి వెళ్లి సీజ్ చేసి చట్టపరంగా కేసుబుక్ చేయడం జరిగింది.

ఉ.10.40

ఆ రోజు కేసు బుక్ చేసి 8 మందిని అరెస్టు చేయడం కూడా జరిగింది. తరువాత చెన్నూరు, కడపలో వుండే అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అధికారులను పిలిపించుకోవడం జరిగింది. ఇది ఫెర్టిలైజర్లకు సంబందించిన అంశం కాబట్టి అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారిని కూడా ఇన్‌వాల్వ్ చేసి ఇన్‌వెస్టిగేట్ చేయడం జరిగింది. లారీలలో ఎరువులు అక్రమంగా రవాణా చేస్తున్నారని నిర్ధారించి కేసులు పెట్టి, 8 మందిని అరెస్టు చేయడం కూడా జరిగింది. తరువాత రోజు ఒక దర్యాప్తు అధికారిని అపాయింట్ చేయడం జరిగింది, కడప తహసీల్దారు గారిని ఇన్‌ఛార్జ్‌గా పెట్టడం జరిగింది.

రెవిన్యూ మరియు పోలీసు డిపార్ట్‌మెంట్ల వారు వెళ్లి, ఎరువులను అక్రమంగా రవాణా చేయుచున్న బాలాజీ ఎరువుల కర్మాగారానికి వెళ్లి, కేవలం లారీలను సీజ్ చేయడం వరకే పరిమితం కాకుండా కేసును డెప్త్‌గా ఇన్‌వెస్టిగేషన్ చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా కర్మాగారానికి సంబంధించిన ముఖ్య పత్రాలను, మరియు భాగస్వామ్య పత్రాలను కూడా దర్యాప్తు అధికారి జప్తు చేయడం జరిగింది. భాగస్వామ్య పత్రాలను కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఇన్‌ఛార్జ్ వెంకటరెడ్డి గారి దగ్గర నుండి తీసుకోవడం జరిగింది. ఆ భాగస్వామ్య పత్రం ప్రకారం బాలాజీ ఫెర్టిలైజర్స్‌లో ఐదుగురు భాగస్వాములు వున్నారని గుర్తించడం జరిగింది. రవాణా చేస్తున్న 8 మంది మాత్రమే కాకుండా ఆ భాగస్వాములందరిపైనా సెక్షన్ 10 ఇ.సి. యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగింది. 22వ తారీఖు నాడు దర్యాప్తుకు సంబంధించిన రికార్డులను, సాక్ష్యాలని జతచేసి సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారి యొక్క న్యాయపరమైన సలహా అడగడం జరిగింది. ఎందుకంటే అంతకు ముందు 420 క్రింద కేసు నమోదు చేయడం జరిగింది కాబట్టి ఆ ప్రకారం కంటిన్యూ చేయవచ్చునా లేకపోతే అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన పత్రాలు ఈ విధంగా వున్నాయి కాబట్టి ఎట్లా చేయాలని వారిని న్యాయపరమైన సలహా కూడా ఆ రోజు అడగడం జరిగింది.

ఆ రోజు ఎరువులు రవాణా చేసిన అంశం వ్యవసాయ శాఖ పరిధిలోకి వచ్చే అంశమని ఆలోచించి, వీరిపై చర్య తీసుకోవాలంటే అగ్రికల్చర్ యాక్ట్ ప్రకారం, ఆ కంపెనీ లైసెన్స్ క్యాన్సిల్ చేయడం కాని, సీజ్ చేయడం కాని అగ్రికల్చర్ డిపార్ట్‌మెంటుకు సంబంధించిన అంశం కాబట్టి వున్నది వున్నట్లుగా అగ్రికల్చర్ డిపార్ట్‌మెంటుకు స్వాధీనం చేయడం జరిగింది. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఇ.సి. యాక్ట్ ప్రకారం, 1955 ఆర్.ఎ. ప్రకారం, యాక్షన్ తీసుకోవ డం ప్రారంభించడం జరిగింది. పోలీసు డిపార్ట్‌మెంట్ ఏ ఒక్కరి పేరునూ ఇందులోనుంచి తొలగించలేదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, ఎట్లా చేస్తారు సర్, how can it be? నాచురల్ జస్టిస్ జరగాలి. కడపలో బాలాజీ ఫెర్టిలైజర్స్ లైసెన్సులు రద్దు చేసారు. నల్గొండ జిల్లాలో అంకిరెడ్డిపల్లి లోని హరిత ఫెర్టిలైజర్స్ వారి లైసెన్సులు కూడా రద్దు చేసారు. ఈ రోజు లైసెన్సులు రద్దయి వున్నాయి. ఇంకా రెండు కంపెనీల లైసెన్సులు వున్నాయి. కేసులు పెట్టారు. కేసులు పెట్టి, దాని యొక్క ఇన్టెన్సిటీని తగ్గించడానికి, you have removed Section 420 IPC i.e. cheating. గవర్నమెంట్ దగ్గర ఏమి చెప్పారండి ? మీరు కమీషనర్‌కు ఏమి పర్మిషన్ ఇచ్చారు. మార్కెట్‌లో ఎరువులు దొరకడం లేదు. మిక్సింగ్ కోసం యూరియాను, డిఎపిని సప్లయ్ చేస్తున్నారు. వందల టన్నులు వారికి సప్లయ్ చేసిన విషయాలకు సంబంధించిన ఆధారాలు కూడా మా దగ్గర వున్నాయి.

Something fishiny, ఒక సభా సంఘం వేయండి, నేను ప్రూవ్ చేస్తాను. హయర్ అప్స్, పొలిటికల్ లెవెల్‌లో వున్న వారు అధికారులతో కుమ్మక్కయి, రైతాంగానికి చేరవలసిన వందల టన్నుల ఎరువులు రైతాంగానికి చేరకుండా పక్క మార్గాలు పట్టడానికి దోహదపడుతున్నారు. ఈ ప్రభుత్వం అనవసరంగా బదనాం అవడానికి ప్రయత్నం చేస్తోంది. మీకు నిజాయితీ వుంటే ఎంక్వైరీ చేయండి. ఒకవేళ నేను ప్రూవ్ చేయలేకపోతే రాజీనామా చేసి వెళ్లిపోతాను. I will prove it beyond doubt that higher ups are involved. It is highly irregular to withdraw the cases against particular judgement. వారికి నిజాయితీ వుంటే సభా సంఘాన్ని వేయమని కోరుతున్నాను. లేకపోతే మాకు ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి (కడప, అనంతపుర్, కర్నూలు) : సర్, ఈ కేసు మీద ఎంక్వైరీ ఖచ్చితంగా జరగాలి. పోలీసు డిపార్ట్‌మెంట్ నుంచి అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు కేసును డైవర్ట్ చేయడం కోసమే మార్చారు. మేము చెప్పడం కాదు, అందరూ చెబుతున్నారు, హరిత ఫెర్టిలైజర్స్ కాని, బాలాజీ ఫెర్టిలైజర్స్ కాని, ఆ రెండింటిలో అవకతవకలు బాగా జరిగాయి. దీని అంతం చూసే వరకూ నేను పోరాటం చేస్తానని సాక్షాత్తు ఇప్పుడు మంత్రిమండలి సభ్యుడు, మైదుకూరు శాసన సభ్యులు చెప్పడం జరిగింది. దానిని బట్టే ఇందులో ఎంత ఇన్టెన్సిటీ వుందనేది తెలుస్తోంది. ఇదే కాకుండా, మంత్రి గారు బి ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో చెప్పారు. ఫలానా చోట తప్పు జరిగిందని మా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆందోళన చేస్తే, వారిని అరెస్టు చేసి 3 రోజులు జైలులో పెట్టడం జరిగింది. అంతే కాని తప్పు జరిగిన చోట చర్యలు లేవు.

అంతే కాకుండా పెట్టిన కేసులను తీసివేయవలసిన అవసరం ఏమొచ్చింది? ఎన్ని వేల కోట్ల రూపాయల కుంభకోణాలు జరుగుతున్నాయో ఒకసారి ఆలోచించండి. ప్రజలు ఇబ్బంది పడుతుంటే, రైతులు ఇబ్బంది పడుతుంటే, చర్యలు తీసుకోని ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమా లేక రాబందుల ప్రభుత్వమా? మిక్సింగ్ ప్లాంట్‌కు పంపించిన యూరియా మాయమైంది. దానిపైన యాక్షన్ తీసుకోలేదు. ఖచ్చితంగా ఈ అంశం మీద సభా సంఘం వేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేన్ రెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా, మంత్రి గారు సరియైన సమాధానం ఇవ్వలేకపోయారు. ఎందుకంటే వారికి అధికారులు సరియైన సమాధానం ఇవ్వనట్లుగా వుంది. నేను, as a Member of the Legislative Council, I request the Hon'ble Chairman to see that a sitting judge or retired judge should be appointed. ఒక కమీషన్ వేసి దీనిపై సమగ్రమైన విచారణ జరిపించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇది చాలా పెద్ద కుంభకోణం. ప్రజల సొమ్మును దోచుకున్నారు మేయర్ గారు. మేయర్ గారు ఎవరు ? జగన్‌మోహన్‌రెడ్డి గారి మామ. జగన్‌మోహన్‌రెడ్డి గారు ఇందులో సైలెంట్ పార్టనర్.

MR.CHAIRMAN: No name, please.

SRI S. INDRASAIN REDDY: I have the right to take anybody's name and question. అందువల్ల దీనిపై సమగ్రమైన విచారణ జరిపించండి.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (అసెంబ్లీ) : సర్, ఇది అగ్రికల్చర్ రిలేటెడ్ సబ్జక్ట్ అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పాలసీతో మిక్సింగ్ ప్లాంట్ పెట్టారు. రిలవెంట్ ఏమిటంటే, ఎరువులు కల్తీ జరుగుతున్న నేపథ్యంలో దీనిమీద సీరియస్ యాక్షన్ తీసుకోవాలి. అనుమానం వున్న పరిస్థితి ఏమిటంటే, కడప మేయర్ మీద ఆ రోజు A.1గా కేసు బుక్ అయింది. ఆ తరువాత ఆయన ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వం కక్ష సాధింపు చర్య తీసుకుంటోందని చెప్పారు. నివృత్తి చేయవలసిన అంశం ఏమిటంటే, కేసు బుక్ అయిన నేపథ్యం ఏమిటి, ఎందుకు విత్‌డ్రా చేయవలసి వచ్చింది, దీని మీద సమగ్రమైన దర్యాప్తు చేయాలని కోరుతున్నాను.

హౌజ్ కమిటీయా లేక మరొక విధంగానా అని కాదు. ఆయన సీరియస్‌గా ఒక ఆరోపణ చేసారు, ఆన్ రికార్డ్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్య తీసుకుంటోందని చెప్పారు. ఇందులో కక్ష సాధింపు ఎక్కడుంది? కేసు బుక్ అయింది, తరువాత విత్‌డ్రా చేసుకున్నారని వచ్చింది. ఆ అంశాన్ని నివృత్తి చేయాలని హోమ్ మినిస్టర్ గారిని కోరుతూ, దీని మీద హౌజ్ కమిటీని కాని లేక ఏదైనా కమిషన్‌ను కాని వేస్తారా అని ప్రభుత్వాన్ని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : సర్, ఇప్పుడు ఇంద్రసేన్ రెడ్డి గారు మాట్లాడుతూ రవీంద్రారెడ్డి గారు జగన్‌మోహన్‌రెడ్డి గారి మామ అని చెప్పారు. సభలో లేని వ్యక్తుల పేర్లు ఎట్లా తీస్తారు? అసలు అంత అవసరం ఏమొచ్చింది?

(అంతరాయం )

MR.CHAIRMAN: No names will go on record please sit down.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : మీరు కేసు పెట్టారు, ఆ కేసుకు సంబంధించి, దానికి లిమిట్ అయి మాట్లాడండి కాని పేర్లు తీయిడమెందుకు? వైఎస్ రాజశేఖర రెడ్డి గారున్నపుడు మీరు ఎందుకు మాట్లాడలేదు ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి గారి మీద ఎందుకు మాట్లాడుతున్నారు?

10.50 am

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, ఆ రోజు పోలీసు డిపార్ట్‌మెంట్ ఇన్‌వాల్వ్ అవ్వడానికి కారణం ఏమిటంటే, ఆ రోజు లారీని కడప చివరి ప్రాంతంలో వదిలిపెట్టి డ్రైవర్స్ వెళ్లిపోయారని సమాచారం వచ్చింది. సి.ఐ అక్కడికి వెళ్లి ఇన్వెస్టిగేషన్ చేసి ఎనిమిది మందిని అరెస్ట్ చేయడం జరిగింది. చట్టవిరుద్ధంగా ఎరువులు సరఫరా చేస్తున్నారని వారు గుర్తించడం జరిగింది. అందుకని ఆ రోజు కేసు రిజిస్టర్ చేసి అరెస్ట్ చేయడం జరిగింది. ఎరువులు ఎక్కడ నుండి సరఫరా అయ్యాయి, ఇందులో భాగస్వాములు ఎవరు, ఎవరు ఓనర్స్ అని తెలుసుకొని భాగస్వాములైన వారి పేర్లను కూడా ఇందులో ఇంక్లూడ్ చేయడం జరిగింది. వేరే జిల్లాలలో కూడా దీనికి సంబంధించిన కంపెనీలు ఉన్నాయని అనుకున్నప్పుడు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఇన్‌వెస్టిగేషన్ చేయవలసిన అవసరం ఉంది కాబట్టి అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కి కేసును ట్రాన్స్‌ఫర్

చేయడం జరిగింది, కాని కేసును విత్‌డ్రా చేసుకోలేదని తెలియజేస్తున్నాను. దీనికి విరుద్ధంగా చేస్తున్నందుకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు. సెంట్రల్ మినిస్టర్ గారు అక్కడ ప్రోగ్రామ్‌కి వచ్చినప్పుడు దీనికి సంబంధించి అక్కడ గొడవ జరుగుతున్నప్పుడు అక్కడ గొడవను కంట్రోల్ చేసే దాంట్లో భాగంగా ఆర్.ఎస్.ఐకి గాయం అయ్యింది. దానికి సంబంధించి ఆర్.ఎస్.ఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాళ్ల మీద కేసులు బుక్ చేసాము కాని దీనికి విరుద్ధంగా చేస్తున్నందుకు కేసు బుక్ చేయలేదని చెబుతున్నాను. వారు అడుగుతున్నటు వంటి ప్రశ్నలకు ఆన్సర్స్ రావాలంటే అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ నోటీసులో ఉంటాయి కాబట్టి వాళ్ల ద్వారా మాత్రమే వస్తాయి.

(తెలుగు దేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, కేసు విత్‌డ్రా చేయలేదు. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కి కేసును ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. దానికి సంబంధించిన వస్తువులను సీజ్ చేసి, కేసు బుక్ చేయడం జరిగింది. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వాళ్ల ఇన్‌వెస్టిగేషన్‌లో ఉంది.

(తెలుగు దేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, రెండు విషయాలు. పోలీస్ డిపార్ట్‌మెంట్ క్రిమినల్ కేసులు పెట్టింది.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : మా మీద క్రిమినల్ కేసులు పెట్టారు. సభా సంఘం వేయవలసిందే.

డా.మసాల పద్మజ (అసెంబ్లీ) : హౌజ్ కమిటీ వేయవలసిందే!

MR. CHAIRMAN: Please sit down.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : హౌస్ కమిటీ వేయవలసిందే!

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, కేసును విత్‌డ్రా చేయలేదు. కేసులు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారికి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఈ కేసును వ్యవసాయ శాఖకు బదిలీ చేసిన తరువాత వ్యవసాయ శాఖకు సంబంధించిన వారు 6(a) క్రింద సరుకును...........

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, కేసు నమోదు చేయడం జరిగిందని చెబుతున్నారు. ఎరువులను అక్రమంగా సరఫరా చేస్తున్నందున క్రిమినల్ కేసు పెడుతున్నామని చెప్పారు. క్రిమినల్ కేసును అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కి ఎట్లా ట్రాన్స్‌ఫర్ చేస్తారు?

శ్రీ బి. వెంకటేశ్వర్లు : బెదిరిస్తే కేసు విత్‌డ్రా చేస్తారా?

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, లారీలలో వచ్చిన సరుకును అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఇన్వెస్టిగేషన్ చేయాలి. అక్కడ ఉన్నటువంటి సరుకును సీజ్ చేశారు. బాలాజీ ఫెర్టిలైజర్స్ వారికి షోకాజ్ నోటీసు ఇచ్చారు. దాని పై రిప్లై వచ్చినతరువాత యాక్ట్ ప్రకారం వాళ్ల మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. కేసు నుండి ఎవరినీ పక్కన పెట్టలేదు, ఎవరినీ కేసు నుండి తొలగించలేదు. కేసును అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కి ట్రాన్స్‌ఫర్ చేయడం జిరిగింది. అంతే అధ్యక్షా.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఇన్వెస్టిగేషన్ చేసిన తరువాత,.........

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మేము అనేది ఒక్కటే. ఆరోజు మేయర్ గారు, ఈ ప్రభుత్వం కక్షసాధిస్తుందని ఓపెన్‌గా ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో చెప్పారు. మేయర్ మీద కేసు బుక్ అయ్యిందా లేదా? వారి ప్రాథమిక దర్యాప్తులో మేయర్ పేరు ఉందా లేదా, ఉంటే దర్యాప్తు ఎంతవరకూ వచ్చింది? మిక్సింగ్ ప్లాంట్‌లు ఉండాలనేది కేంద్రప్రభుత్వ పాలసీ, నేను ఆ విషయం జోలికి వెళ్లడం లేదు. కల్తీ జరగడం అనేది తప్పు. ఇందులో మూడు అంశాలున్నాయి. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం కేసు బుక్ అయ్యిందా లేదా? బుక్ అయితే ఎందుకు తీసారు? లేకపోతే ఇప్పుడు స్టేజ్ ఏమిటి?

(అంతరాయం)

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, సరుకు సరఫరా అవుతుండగా . . . .

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారి సమాధానం మాకు సంతృప్తికరంగా లేదు. వ్యవసాయ శాఖకు ఈ కేసును అప్పజెప్పడం సరైనది కాదు. కేసు బుక్ చేశారు, బుక్ చేసినటువంటి కేసు పై ముద్దాయి అనుకున్నటువంటి ఆయన చాలా స్పష్టంగా చెప్పారు. నా మీద కేసు అక్రమంగా బుక్ చేశారు, ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నది అని ప్రభుత్వం మీద ఆరోపణలు చేయడం జరిగింది. తరువాత no case was booked against the then Mayor of Kadapa for the allegations of selling adulterated and poor quality of fertilizers. However, a case was booked by police for transporting the fertilizer without proper documents. ఈ కేసును ఎంత నీరు గార్చారో చూడండి. కేసును టోటల్‌గా నీరుగార్చి... ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్‌కి అనధికారికంగా ఏవిధమైన అనుమతి లేకుండా రైతులకు చెందవలసిన ఫెర్టిలైజర్స్‌ని డైవర్ట్ చేసి ఈ ప్లాంట్‌కి వెళ్లాయి. అది ప్రధానమైన ఆరోపణ. అక్రమంగా తరలించబడ్డాయి అన్నటువంటి దానిమీద కేసు పెట్టారు. కేసును రిజిస్టర్ చేశారు. రికార్డ్స్‌ని ట్యాంపర్ చేశారనేటువంటి అనుమానం సభకు కలుగుతోంది. పోలీస్ స్టేషన్‌లో రికార్డ్స్‌ను ట్యాంపర్ చేసి ఈ విధంగా చిన్న కేసును పెట్టి అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు తరలించామని చెబుతున్నారు. సార్, అడల్ట్రేటెడ్ కేసులు, ట్రాన్స్‌పోర్టేషన్ డాక్యుమెంట్స్ ఉన్నాయంటే దీనిని అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారు సర్వే చేస్తారా అండి? పోలీస్ డిపార్ట్‌మెంట్ ప్రతిదాన్ని కన్సర్న్డ్ డిపార్ట్‌మెంట్‌కి పంపిస్తున్నారా? పోలీస్ డిపార్ట్‌మెంట్ ఇన్వెస్టిగేషన్ చేయడం

లేదా? ఈ ఒక్క దాన్ని డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీకి ఎందుకు పంపించారు? పోలీసు డిపార్ట్‌మెంట్ తాలుకు ఇంట్రస్ట్, ప్రభుత్వం తాలుకా ఇంట్రస్ట్ ఇందులో ఇన్‌వాల్వ్ అయి ఉంది. ఆ ఇంట్రస్ట్‌ను సేఫ్‌గార్డ్ చేయడం కోసం అతనిని అరెస్ట్ చేయలేదు. మామూలుగా అందరినీ అరెస్ట్ చేసేటప్పుడు ఇతనిని ఎందుకు అరెస్ట్ చేయలేదు? అతనిని అరెస్ట్ చేస్తారా లేదా? రికార్డ్స్ ట్యాంపర్ అయినట్లు మాకు అనుమానం ఉంది. ఇది రైతులకి సంబంధించిన ఇష్యూ. దీనికి ఇక్కడితో ఫుల్‌స్టాప్ పెట్టవలసిన అవసరం ఉంది. దీని మీద హౌజ్ కమిటీ వేస్తారా లేదా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.11.00

MR. CHAIRMAN: Enough is enough. You are all demanding for constitution of a House Committee, but the Government is not agreeing for it. Therefore, I will take-up next question. Please cooperate with the Chair.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : అధ్యక్షా..

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారూ, అధ్యక్షా లేదు, ఏమి లేదు.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, ఆరోజు ఏవైతే ఎరువులను పట్టుకోవడం జరిగిందో వాటిని ఎక్కడ నుండి సరఫరా చేస్తున్నారు? దానికి సంబంధించిన కంపెనీ ఎవరిదనే ఇన్వెస్ట్‌గేషన్ జరిగిన తరువాత మాత్రమే దానిలో భాగస్వాములైన వారి మీద కేసులు పెట్టడం జరిగింది. తరువాత అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు సంబంధించిన వాళ్లు, కంపెనీ దగ్గరకు వచ్చి విచారించినప్పుడు వాళ్లు మేము చట్ట ప్రకారమే చేస్తున్నాం, చట్ట విరుద్ధంగా చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వం నుండి మాకు అనుమతి ఉందనే సమాచారాన్ని తెలిపారని పోలీసు డిపార్ట్‌మెంట్ ముందు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వివరించినప్పుడు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వాళ్లే దీనిపై విచారణ జరపాల్సిన అవసరం ఉంది కాబట్టి ఇన్వెస్ట్‌గేషన్ కోసం వాళ్లకు పంపించడం జరిగింది. అంతేకాని, దానిలో ఇన్‌వాల్వ్ అయిన ఏ ఒక్క వ్యక్తిని కూడా తొలగించలేదనీ, ప్రక్కన పెట్టలేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వాళ్లకు కూడా షో-కాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. దీనిపై అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఫీల్ అయి ఉంటే.. దాని మీద చర్య తీసుకోవడానికి ప్రభుత్వం సిద్దంగా ఉంది.

MR. CHAIRMAN: Please resume your seats. I will take up the next question.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పోట్ల నాగేశ్వర రావు : (ఖమ్మం) అధ్యక్షా, అలాగైతే, రామలింగరాజును కూడా విడదల చేయమనండి.

శ్రీ వై. శివరామి రెడ్డి : (అనంతపూర్) అధ్యక్షా, రామలింగరాజు కేసులు ఈ కేసుకు సంబంధం ఏముంది?

(హౌజ్ కమిటీ వేయాలని తెలుగుదేశం సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి నినాదాలు చేశారు)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN: I am not allowing anybody. Now the time is 11.00 clock.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, మైక్ ఇవ్వండి.

MR. CHAIRMAN: I am not allowing anybody.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, అందరిని ఎలో చేయండి సార్. అదేమిటి? మీరు ఆ స్థానంలో ఉంటే న్యాయం జరగాలి.

(వి వాంట్ హౌజ్ కమిటీ అంటూ ప్రతిపక్ష సభ్యుల నుండి నినాదాలు. సంబంధిత మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు కాబట్టి హౌజ్ కమిటీ వేయాలంటూ ప్రతిపక్ష సభ్యుల నుండి నినాదాలు)

శ్రీ యన్ . ఇంద్రసేన్ రెడ్డి : అధ్యక్షా, ఈ విషయంపై హౌజ్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: There is a demand from all the sections of the House for constitution of a House Committee, but the Government is not accepting your demand. Please cooperate with the Chair. We have to complete the agenda of the House.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : (అసెంబ్లీ) ఈ కేసులో ప్రత్యేకత ఉన్న దృష్ట్యా.. సమగ్ర దర్యాప్తు కొరకు హౌజ్ కమిటీ వేయాలి.

SRI PUVVADA NAGESHWARA RAO: Sir, let me conclude by saying one word.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభలోనే ఉన్నారు కాబట్టి హౌజ్ కమిటీ గురించి ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the Minister for Home.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, హౌజ్ కమిటీ అవసరం లేదు. ఎప్పుడైనా ఇలాంటి కేసులు వచ్చినప్పుడు, సంబంధిత డిపార్టుమెంట్లకు బదిలీ చేయడమనేది మొట్టమొదటి సారి కాదు. గతంలో కూడా, అటవీ శాఖకు సంబంధించిన కేసులు కాని, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన కేసులు కాని చాలా వరకు సంబంధిత శాఖలకు బదిలీ చేయడం జరిగింది. ఏ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన కేసులను ఆ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేసి, ఇన్వెస్టిగేషన్ చేయడమనేది జరుగుతోంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, పోలీసు డిపార్ట్‌మెంటుకే సాధ్యం కానిది, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు సాధ్యం అవుతుందా? అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తుంది?

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వాళ్లు కొల్యూడ్ అయి, ఆయన చేత ఈ వ్యాపారం చేయిస్తున్నారు. మరలా, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తే ఏమి లాభం?

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, కేసు ప్రూవ్ చేశాము. ఎరువులు ఎట్లా దారి మళ్లుతున్నాయో చెప్పాం. Commissioner of Agriculture is also one of the accused persons in this case. అధ్యక్షా, మేము చెప్పేది ప్రభుత్వాన్ని ఒకసారి విననివ్వండి. మీ ద్వారా న్యాయం జరుగుతుందనే ఉద్దేశ్యంతో అపీలు చేస్తున్నాం. ప్రభుత్వాన్ని విన నివ్వండి.

(శ్రీ పాలడగు వెంకట్రావు గారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వమని తన స్థానంలో నిలబడ్డారు)

మిస్టర్ ఛైర్మన్ : వెంకట్రావు గారూ, మీరు క్రొత్తగా చెప్పేది ఏమైనా ఉందా? MR. CHAIRMAN:

There is a dead lock. There is a demand for constitution of a House Committee. . అందరూ దీని గురించే చెబుతున్నారు. క్రొత్తగా ఏమైనా ఉంటే చెప్పండి వెంకట్రావు గారూ.

( వి వాంట్ హౌజ్ కమిటీ అని ప్రతిపక్ష సభ్యుల నుండి నిరంతరంగా నినాదాలు)

శ్రీ పాలడగు వెంకట్రావు (అసెంబ్లీ) : అధ్యక్షా, నాలుగు ఎరువుల ప్లాంట్ల విషయంలో సభ్యులు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారు ఆరోపించారు. ఇంద్రసేన్ రెడ్డి గారు కూడా మరొక ప్లాంటు విషయంలో ఆరోపించారు.

మిస్టర్ ఛైర్మన్ : వెంకట్రావు గారూ, వాళ్లు చెప్పిందే చెబుతున్నారు. క్రొత్తగా ఏమి చెబుతున్నారు?

శ్రీ పాలడగు వెంకట్రావు : అధ్యక్షా, క్రొత్త విషయాన్నే చెబుతున్నాను. కేసులను కేసులుగానే ఆ కంపెనీ వాళ్లు తీసుకొని అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు కాని, పోలీసు డిపార్ట్‌మెంట్‌కు కాని ట్రాన్స్‌ఫర్ చేసి ఉంటే సమస్య ఉండేది కాదు. పదవిలో ఉన్న ఒక వ్యక్తి ఈ హౌజ్ లీడరును, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని బజారులో ఛాలెంజ్ చేశాడు. ఈ మాటను మనం మర్చిపోవడానికి వీలు లేదు.

(ప్రతిపక్ష సభ్యుల నుండి షేమ్, షేమ్ అంటూ నినాదాలు)

He is the Leader of the House. He is the Chief Minister of the State. ముఖ్యమంత్రిని సవాలు చేసిన వ్యక్తిని ఇవ్వాళ మనం ఫ్రీగా వదలి వేద్దామంటే, ఎవరు పడితే వాళ్లు, ఒక దొంగ బజారులో ముఖ్యమంత్రి గారి మీద ఛాలెంజ్ చేశారంటే.. రేపు ప్రొద్దున shall we go free? ముఖ్యమంత్రి గారిని అన్నారంటే మనందరిని అన్నట్లే. కాంగ్రెస్ పార్టీని అన్నట్లే. ప్రభుత్వాన్ని అన్నట్లే. కాబట్టి ఇటువంటి విషయాలలో ముఖ్యమంత్రి గారిపై కాని, మంత్రులపైన కాని డైరక్టుగా ఛాలెంజ్ చేస్తుంటే.. it is difficult to tolerate such elements. He is challenging the State Government. కాబట్టి ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : నేను కాదు సీరియస్‌గా తీసుకోవలసింది. ప్రభుత్వం తీసుకుంటుంది.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, ఎసెన్షియల్ కమ్మోడిటీస్ యాక్టు క్రింద అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వాళ్లే దీనిపై విచారణ జరపాలనే విషయం సభ్యులందరికి తెలిసిన విషయమే. దానిలో ఆరోపించబడిన ఏ ఒక్కరిని కూడా కేసు నుండి తొలగించలేదు.

(ప్రతి పక్ష సభ్యుల నుండి అంతరాయం)

SRI PUVVADA NAGESHWARA RAO: We cannot agree for that.

MR. CHAIRMAN: There is an universal demand for constitution of a House Committee.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి : అధ్యక్షా, బాలాజీ ఎరువుల కంపెనీకి సంబంధించిన ఐదుగురు భాగస్వామ్యులను ఈ కేసులో ఇన్‌వాల్వ్ చేయడం జరిగింది. ఆ ఐదుగురిలో అతను ఒకడు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ సమాధానం మాకు అవసరం లేదు.

(విచారణ ఎందుకు చేపట్టలేదని అడగడం లేదు. అతనిని ఎందుకు అరెస్ట్ చేయలేదు. ఇన్ని రోజులు ఎందుకు ఆగవలసి వచ్చిందంటూ ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : (మంత్రి గారిని ఉద్దేశించి) హౌజ్ కమిటీ వేయమని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, అందులో ఉన్న భాగస్వాముల మీద కేసు పెట్టడం జరిగిందని సభకు తెలియజేయడం జరిగింది. ఇది అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన విషయం కాబట్టి వాళ్లను విచారణ చేయమని చెప్పాం.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా.....

MR. CHAIRMAN: There is a dead lock. The whole House is demanding for constitution of a House Committee, but the Government is not agreeing for your demand.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, తమ డిస్క్రీషనరి పవర్‌ను ఉపయోగించి ఒక డైరక్షన్ ఇవ్వండి.

11.10am

MR. CHAIRMAN: I have no discretionary powers.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : మేయరు గారి పేరు తీసివెయ్యలేదు. ......

శ్రీ దాడి వీరభద్రరావు : ఆ సమాధానం మాకు వద్దు.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులవైపు నుండి అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : పేరు ఉందా లేదా? ఉంటే ఎందుకు అరెస్ట్ చెయ్యలేదు?

**(అంతరాయం)**

శ్రీ దాడి వీరభద్రరావు : మా ఒపీనియన్ చెప్పనివ్వండి సార్.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఇంత ఆవేశంతో అడిగితేనేగాని, మీరు పర్మిషన్ ఇవ్వడంలేదు. వీలైనంతవరకు మీ అథారిటీని మేము క్వశ్చన్ చెయ్యలేదు. హౌజ్ నడపడానికి అభ్యంతరం చెప్పలేదు. On the other hand, we are always cooperating with the Government and with you Sir. అయితే, ఇక్కడ ఒక సంశయం ఉదయించింది. ఒక కేసు పెట్టారు. ఇది మాకు సంబంధం లేదు, వ్యవసాయ శాఖకు సంబంధించింది అంటున్నారు. A criminal case was booked on a particular individual. సార్, వాళ్లు భారత ప్రభుత్వం ద్వారా వచ్చిన ఎరువులను మధ్యలో కమీషనర్ ఆర్డర్ తో మిక్సింగ్ ప్లాంటుకి డైవర్ట్ చేస్తున్నారు. It is a criminal offence. అవి రైతాంగానికి అందవలసినటువంటి ఎరువులు. రైతులకు ఎరువులు లేవు. మార్కెట్‌లో రేట్లు పెరుగుతున్నాయి. ఇష్టం వచ్చినట్లు మిక్స్ చేసుకోవడానికి దొంగ సరుకు 6 లారీలతో పట్టుపడింది. 8మందిని అరెస్టు చేశారు. ఇంకో 5 గురిని కూడా అందులో ఉన్నారని అరెస్ట్ చేశారు. ఇవాళ, మా డిపార్టుమెంటుకి సంబంధంలేదు, అగ్రికల్చరల్ డిపార్టుమెంటుది అంటే ఎలా? హోం డిపార్టుమెంటు వాళ్లు భయపడితే అగ్రికల్చరల్ డిపార్టుమెంటువారు ఏమి చేస్తారు? ఏ పరిస్థితులలో ఈ కేసు ఉన్నదో అర్థం చేసుకోవాలి. The then Government led by late Sri Y.S. Rajasekhara Reddy and the then Finance Minister Sri K. Rosiah and the present Hon'ble Chief Minister; whoever may be in the Government, it is a continuity. The legacy has to continue. అన్ని వైపుల నుండి ఒక విజ్ఞప్తి వస్తోంది. There is a dead-lock. Pandemonium has been created. దీనిని dispel చెయ్యాలి. హౌజ్ కమిటీ వేయండి, లేదా సమగ్ర దర్యాప్తు జరిపించండి. హౌజ్ కమిటీ వేయమనండి. మెజారిటీ వాళ్లే ఉంటారు.

(Interruptions)

Therefore, through you, Sir, I request the Government to come forward to conduct a separate enquiry either through the House Committee or through a Judicial Committee. Whatever you like to do it, please do it because the entire House is demanding for an enquiry.

(శ్రీ కొంపల్లి యాదవరెడ్డి తదితరులవైపు నుండి అంతరాయం)

SRI K. YADAV REDDY: Sir, he has accused the very Hon'ble Chief Minister personally. He has even challenged the Government As such I request the Government to take immediate action against him as per the law of the land.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు స్పందించాలి. మేము అప్పీల్ చేస్తున్నాము, హౌజ్ కమిటీకి అంగీకరించండి. మాకు వ్యక్తి గతంగా ఎవరిమీద ఏమీ లేదు. ఒక్క పేరును కూడా మేము మెన్షన్ చెయ్యలేదు. ప్రభుత్వం క్లీన్ చిట్‌తో బయటకు రావాలి. You have to prove it. Everybody is looking at it. I request the Hon'ble Chief Minister to immediately order for an enquiry into all the connected matters by constituting a House Committee or through a Judicial Committee.

MR. CHAIRMAN: Now a dead-lock has been created due to this subject. Under the present circumstances, I can only adjourn the House. The House is adjourned for ten minutes.

(The House then adjourned at 11.16 a.m. for ten minutes)

మ. 12.00

(తేనీటి విరామానంతరం సభ తిరిగి మ. 12.03 ని.లకు ప్రారంభమైనది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో కూర్చున్నారు.)

MR. CHAIRMAN : All the remaining question i.e. Q.Nos. 4790 (2), 4723(3), 4868 (4), 4522 (5), 4603(6), 4783 (9), 4826 (10) are deemed to have been answered. Question hour is over.

L.C.Q.No.4790 (2)

Sri Dadi Veerabhadra Rao
Smt. Masala Padmaja
Sri Cherupally Seetharamulu, MLCs

Will the Minister for Indira Kranthi Patham, SHGs be pleased to state:

a) The year-wise and District-wise quantum of amount of loans sanctioned by the Banks to self

Help Groups under SHG Bank linkage programme for the last 6 years;

b) the quantum of eligible subsidy amount for this loan amount under Pavala vaddi scheme and

c) the details of subsidy amount released for far and arrears yet to

The Hon'ble Minister for Panchyat Raj and Rural Development:
(SMT V. SUNITA LAXMA REDDY)

a) Details are placed on the Table of the House.

b) & c) The quantum of eligible interest subsidy and the amounts released is as follows:-

| Year | Amount of elibible Pavala Vaddi (Rs.in crores) | Releases (Rs.in Cores) |
|---|---|---|
| 2004-05 | 10.00 | 10.00 |
| 2005-06 | 42.67 | 48.00 |
| 2006-07 | 50.02 | 56.25 |
| 2007-08 | 112.00 | 100.00 |
| 2008-09 | 368.62 | 250.00 |
| 2009-10 | 545.77 | 100.00 |
| 2010-11 | - | 270.00 |
| | 1129.08 | **834.25** |

For payment of arrears to the eligible SHGs for the year 2009-10, an additional amount of Rs.294.83 crores is further required.

L.C.Q.No.4723 (3)

Sri K.R.Amos MLC

Will the Minister for Social Welfare be pleased to state:

a) Whether it is a fact that the SC, ST Welfare Departments have identified nearly 6,000 vacancies in various Government Departments in the State for the last 11 years;

b) the steps being taken to fill the Backlog vacancies meant for SC & STs;

c) the suggestions given by the National Commission for SCs during its review meeting with the officials of the State Government?

The Hon'ble Minister for Social Welfare: (SRI PITHANI SATYANARAYANA)

a) Yes Sir,

b) Special drive was taken up and Review meetings with major departments held for filling the backlog vacancies by 30-06-2011.

c) National Commission has suggested to clear the backlog vacancies on priority.

L.C.Q.No.4868 (4)

Sri K.S.Lakshmana Rao,
Sri T.G.V.Krishna Reddy,
Dr.Rayapati Srinivas, M.L.Cs

Will the Minister for IKP, P, SHGs & WD, CW & DW, JW, be pleased to state:

a) The Quantum of amount paid as compensation to those who got insurance under Aam admi scheme during the year 2009-10 ?

b) Whether it is a fact that Aam Admi Insurance facility is not renewed till now since 1-4-2010;

c) Is so, the policy of the Government with regard to payment of compensation to the eligible;

d) Whether the premium to be paid by the State Government has been released ?

The Hon'ble Minister for Panchyat Raj & Rural Development: (SMT V. SUNITA LAXMA REDDY)

a) LIC has paid an amount of Rs.107.06 crores of Insurance in respect of 33,306 claims pertaining to the year 2009-10.

b) No Sir, the insurance cover has been renewed and claim settlement process has been commenced.

c) Does not arise. All the eligible claims will be paid by the LIC

d) Yes, Sir. Government of A.P. has paid the entire premium as per agreement to LIC. However, LIC has been asking for enhancing the premium which is posed to Government of Indira for suitable guidance.

L.C.Q.No.4522 (5)

Sri Tirumala Srinivasulu, MLC,

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:

a) Whether it is a fact that the A.P. Urban Finance Infrastructure Development Corporation has entered into memorandum of understanding with M/s. Prize Water House Coopers Pvt. Limited for electification of Street lights in several towns in the State under PPP mode;

b) If so, the number of towns have been provided with street lights so far; and

c) Whether the electrification of street lights in Kurnool, Adoni and Nandyal etc., towns has been taken up ?

The Hon'ble Minister for Municipal Administration & Urban Development:
(SRI M. MAHEEDHAR REDDY)

a) No Sir.

b) Not applicable

c) Not applicable

L.C.Q.No.4603 (6)

Sri Pochim Reddy Subba Reddy, MLC,

Will the Minister for Social Welfare be pleased to state:

a) Whether it is a fact that many irregularities are taking place in maintenance of Welfare Hostels in the State; and

b) The details of officers and wardens involved in such activities and action taken against them ?

The Hon'ble Minister for Social Welfare: (SRI PITHANI SATYANARAYANA)

a) Yes, Sir,

b) 57 disciplinary cases are against the Wardens / ASWOs. Statement placed on the table of the House.

L.C.Q.No.4783 (9)

Sri B.Changal Rayudu,
Sri Jalli Wilson, M.L.Cs

Will the Minister for Minorities Welfare be pleased to state:

a) Whether it is a fact that Christian Missionary properties have been encroached and sold out in the State;

b) Whether it is also a fact that the House Committee constituted on the said issue has submitted its report; if so, the action taken thereon;

c) Whether the Government will bring a Legislation for protecting Christian Missionary properties as is done in the case of Hindu and Muslim religious properties; and

d) If so, the time by which it will come in to effect ?

The Hon'ble Minister for Minorities Welfare: (SRI SYED HMEDULLAH)

a) Yes Sir,

b), c), & d) Yes Sir, Based on the main recommendation of the House Committee, Government is examining to bring a comprehensive legislation on the lines of A.P. Charitable & Hindu Religious Institutions and Endowments Act, 1987 and Wakf Act, 1995 as permanent remedial measure, prohibiting the alienation, sale, gift lease of the properties of Charistian Missionaries and Educational Institutions except by the provisions of the Acts and a competent authority.

L.C.Q.No.4826 (10)

Sri Bommidi Narayana Rao
Sri Sidda Raghava Rao
Sri Dadi Veerabhadra Rao MLCs

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:

a) Whether it is a fact that Elections to Municipalities and Municipal Corporations have been postponed;

b) If so, the reasons thereof or;

c) Whether there are any proposals to Constitute New Municipalities or New Corporations;

d) Whether any proposals to merge some Municipalities or Panchyats into the Municipal Corporations; and

e) Whether the Government will constitute a Consultative Committees to the Municipalities and Corporations under Special Officers regime with concerned MPs, MLCs and MLAs until the election ?

The Hon'ble Minister for Municipal Administration & Urban Development: (SRI M. MAHEEDHAR REDDY)

a) Yes, Sir.

b) The elections to the ULBs, could not be held due to following reasons;

a) Re-division of Municipalities could not be completed due to on going census operations;

b) Identification of B.C. Voters could not be done due to the observations/ directions of the Hon'ble High Court and the Hon'ble Supreme Court.

c) Yes, Sir.

d) Yes, Sir.

e) No, Sir.

SRI B. CHANGHAL RAYDU ( Assembly): (without mike) Question Hour has been removed from the list. Please, complete the Question Hour Sir.

MR. CHAIRMAN : Now, I have to continue the Question Hour. Mr. Changal Rayudu, do you want to create a new precedent?

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, టీ బ్రేకు ఇచ్చే ముందు సభలో ముఖ్యమైనటువంటి చర్చ జరుగుతోంది. కడప మేయర్‌కు సంబంధించిన కేసుల విషయమై మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాము. మిక్సడ్ ప్లాంట్సుకు సంబంధించిన ఇష్యూ కూడా కలిపి ఇందులో ఉంది. ఈ రాష్ట్రంలో సుమారు 20 మిక్సడ్ ప్లాంట్లు ఉన్నాయి. మన రాష్ట్ర రైతులకు రావలసినటువంటి ఎరువులు అన్నీ కూడా డైవర్ట్ అయిపోయే పరిస్థితి రావడం వలన మన రాష్ట్రంలో గత మూడు సంవత్సరముల నుంచి ఎరువులకు సంబంధించిన కొరత ఏర్పడుతోంది. దానివలన ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు రావడం జరుగుతోంది. దీనిని అనేక రకాలుగా ఎదుర్కోవడం జరిగింది. ఈ విషయమై మేము గవర్నరు గారితో మాట్లాడిన తరువాత గవర్నరుగారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎరువులను పంపడం జరిగింది. ఇదంతా జరిగిన తరువాత, ఈ సీక్రెసీ అంతా తెలుసుకుంటే, మిక్సింగ్ ప్లాంట్లకు అన్నింటికీ కూడా సప్లయ్ అవడం వలన స్కేర్సిటీ వస్తోంది అంటున్నారు. వాళ్లైనా పూర్తిగా చేస్తున్నారా అంటే, అది కూడా చేయడం లేదు. ఆ ఎరువులను కూడా బ్లాక్‌లో పంపించే పరిస్థితి వస్తోంది. ఏ రేషియో ప్రకారం యూరియా మొదలైనవన్నీ పంపిస్తున్నారో, వాటి ప్రకారం మిక్సింగ్ ప్లాంట్ల నుంచి రావడం లేదు. ఎరువుల కరువుకు కారణమైన ఈ వ్యవస్థ, దీని మీద విచారణ జరపవలసిన అవసరం ఉంది. ఇందులో భాగంగానే కడప జిల్లా మేయర్ మీద కేసులు పెట్టారు, కేసులు పెట్టినదానిలో స్పష్టంగా హోం మినిస్టర్‌గారు చెప్పారు. కానీ మేము అందులో కొంచెం సందేహపడ్డాము. ఈ విషయంలో కొంత పొలిటికల్ ఇన్‌ఫ్లుయెన్స్‌తోనే తయారైంది. అయితే, ప్రస్తుతం ఉన్నటువంటి కేసుని డైల్యూట్ చేయడానికి

కావలసినటువంటి ఏర్పాట్లు చేయడం జరిగింది. ఆయన ప్రభుత్వాన్ని బెదిరించి, నా మీద కక్ష సాధింపు చర్యలతోనే కేసులు పెట్టారని చెప్పారు. కానీ, ఆ కేసులు ఏమీ కనిపించడం లేదు. ఎగ్రికల్చరల్ డిపార్టుమెంట్ వారి తాలూకు కొల్యూషన్‌తోనే ఇవన్నీ జరిగాయి. అటువంటి పరిస్థితులలోనే ఎగ్రికల్చరల్ డిపార్టుమెంట్‌కు ఎంక్వైరీ చేయమని చెప్పడంలో అర్థం లేదు. ఇది సరైన విషయం కాదు. కాబట్టి ప్రభుత్వంలోనే అనేక రకాల విషయాలు ఉంటాయి. ఇందులోనే పోలీసు డిపార్టుమెంట్ ఎంక్వైరీ చెయ్యాలి. మైన్స్ గురించి కొన్ని కేసులు జరుగుతాయి, వాటిని పోలీసు శాఖ వారు ఎంక్వైరీ చేస్తున్నారు కదా. పోలీసు డిపార్టుమెంట్లకు ఎంక్వైరీకి పంపించి, ట్రాన్స్‌ఫర్లను చేయించడం ఎక్కడా జరిగే పని కాదు. ఇది కేవలం పొలిటికల్ ప్రెషర్స్‌కు లొంగి, ప్రభుత్వాన్ని ఆయన బెదిరించారు కాబట్టి ఆయన బెదిరింపులకు ప్రభుత్వం లొంగిపోయి, ప్రెజరైజ్ కాబడి, ఇన్ని పబ్లిక్ ఇంట్రెస్టులను కూడా వదిలేసి, ఆయనను సేవ్ చేయడం కోసం ఈ కేసును డైల్యూట్ చేయడం జరిగింది. దీని మీద మెంబర్స్ అందరం కూడా ఈ విషయంలో లోతుకు వెళ్ళాలని, ఇందులో నిజానిజాలు బయటపెట్టాలని కోరుతున్నాము. ఎందుకంటే, ఇది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన క్రిమినల్ కేసు గురించి కాదు, దీనికి రిలేటెడ్‌గా యూరియాకు సంబంధించిన, ప్లాంట్లకు, ఎరువులకు సంబంధించిన ఇష్యూలు అంతా కూడా ఉన్నాయి కాబట్టి, ఒక హౌజ్ కమిటీని వేసి, అందులో terms of conditionsను కూడా యాడ్ చేసి, ఆ కేసు ఒక్కటే కాకుండా, దానికి సంబంధించిన యూరియా, ఇతర ఎరువుల గురించి, ఇంకా ప్లాంట్ల గురించి, మిక్సింగ్ ప్లాంట్ల తాలూకు పెర్‌ఫార్మెన్స్ గురించి, అక్రమ కేసులలో ఇవన్నీ పెట్టి, వీటికి సంబంధించి ఒక హౌజ్ కమిటీని ఏర్పాటు చేయాలి. ఆ విధంగా చేసినట్లయితే, తప్పనిసరిగా ఇందులో అన్ని పార్టీలకు సంబంధించిన సభ్యులు ఉంటారు, అందరూ నిజాలు తెలుసుకుంటారు. మాకు ఒక అవకాశం కల్పించండి సార్. ఎవరో పోలీసు డిపార్టుమెంట్‌లో కేసు ఉందని చెపుతారు, వారేమో మా దగ్గర లేదని మరో రోజు చెపుతారు, మరో రోజు ఎగ్రికల్చరల్ డిపార్టు మెంట్ వద్ద ఉందని చెబుతారు. ఎవరైతే ఎగ్రికల్చరల్ డిపార్టుమెంట్ వారని చెబుతున్నామో, ప్రస్తుత కేసులో వారే ముద్దాయిలు. ఎవరైతే ముద్దాయిలని చెబుతున్నామో, ఆ డిపార్టుమెంట్ వారినే ఎంక్వైరీ చేయమని ఎలా చెబుతారు? ఇదంతా వాళ్ళకి తెలియకుండానే ఈ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఫెర్టిలైజర్స్ అన్నీ జరుగుతాయా? ఇది సరైన విధానం కాదు. ఈ రోజు ముఖ్యమంత్రిగారు హౌజ్‌కు రావడం జరిగింది, కానీ ఆయన ఇంతవరకూ మాట్లాడలేదు, వారు దీనిమీద స్పందిస్తారని ఆశించాము. తప్పనిసరిగా ప్రభుత్వం దీనిపై స్పందించి, హౌజ్ తాలూకు మూడ్‌ను కూడా చూడాలి. ఇందులో నిజా నిజాలు తేల్చాలన్న మూడ్ కూడా కన్పించింది. ఇంతకుముందే తమరు కూడా చెప్పారు. కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకుని ఒక హౌజ్ కమిటీని వెయ్యాలని మీ ద్వారా మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము. హౌజ్ కమిటీ వేసే దాకా మేము దీనిని వదలం.

శ్రీ పువ్వాడ నాగేశ్వర్ రావు : సర్, మనం అప్పర్ హౌజ్‌లో ఉన్నాం. Upper House is always Upper House. మేము ఎప్పుడూ తొందరపడలేదు. మీ ఆదేశాలను గౌరవిస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : నేను చెప్పేదేమిటంటే...

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : మేము ఎప్పుడూ కూడా తొందరపడలేదు. మీ ఆదేశాలను పాటిస్తాము. ఈ ప్రభుత్వాన్ని అత్యంత న్యాయ సమ్మతమైన కోరికను కోరాము. Here some thing fishy. It was proved beyond all reasonable doubts. సర్, ఇక్కడ హౌజ్‌లో కూడా above party lines అందరికీ న్యాయం జరగాలనే అభిప్రాయంతో, హౌజ్ కమిటీని అడిగారు. అదొక్కటే పరిష్కార మార్గం. హోం డిపార్టుమెంటే చేతులెత్తేసిన తరువాత, అగ్రికల్చరల్ డిపార్టుమెంట్‌తో ఏదో చేయిస్తామని చెప్పడం భ్రమ. దయచేసి పంతానికి పోకుండా, ఈ ప్రభుత్వం అంగీకరిస్తే, డిగ్నిఫైడ్‌గా ఉంటుంది, మేము సహకరిస్తాము. It will be led by the Congress men only. మేమేమీ అందులో పొలిటికల్‌గా చేసేదేమీ లేదు. దీనికి ఒక హౌస్ కమిటీ వేయించండి. మీ నాయకత్వాన అందరం కలిసి పనిచేస్తాము. తతిమా ప్రొసీడింగ్స్ కలిసి పనిచేస్తాము. Otherwise, we will stand where we are.

SRI B. CHANGHAL RAYDU : (Assembly) Question Hour has been removed from the list. Please, complete the Question Hour Sir.

MR. CHAIRMAN : Now, I have to continue the Question Hour. Mr. Changal Rayudu do you want to create a new precedent?

మ . 12 . 10

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఎరువులు తీవ్రమైన కొరత ఉన్న సందర్భంలో ఈ ఇష్యూ బయటకు వచ్చింది. దీనివలన రైతులలో, ప్రజలలో పెద్దఎత్తున ఆందోళన కొనసాగుతున్నది. రవీంద్రనాథ్ రెడ్డిగారు, కక్షసాధింపుచర్యలు చేస్తున్నారని అన్నారు. కక్షసాధింపుచర్యలు చేస్తున్నది నిజమా? లేక అతను తప్పులుచేసి, కేసులో ఇన్‌వాల్వ్ కాబడి అతనిపైన కేసుపెట్టడం వాస్తవం కాదా? ఉంటే ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు? ఇది ప్రభుత్వానికి సవాలుగా, ప్రజలు ఆందోళనతో, ఆవేదనతో ఉన్నారు. దానిని రుజువు చేసుకోవలసిన అవసరం ఉంది. వాస్తవాలు తెలియాలంటే హౌజ్ కమిటీ వేయడం తప్ప మరో పరిష్కారం లేదు. దయచేసి హౌజ్ కమిటీ వేయండి. నిజానిజాలు నిగ్గుతేల్చండి. రైతులలో, ప్రజలలో ఉన్న అనుమానాలను నివృత్తి చేయండి.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. ఈ కేసు కాకుండా ఇది ఎంత డైవర్ట్ అవుతోందంటే, కేంద్రప్రభుత్వం నుండి ఇది వచ్చింది అనేది తెలుసుకుని, ఇది డిస్ట్రబ్ అవుతోందా లేదా అనేది లోతుగా తెలియాలంటే, హౌజ్ కమిటీ వేయాలి తప్ప ఆఫీసర్స్‌తో ఎంక్వయిరీ చేయించితే ఏమీకాదు, వారు చేయలేరు. ఆఫీసర్స్ కమిటీ వేస్తామని అంటే మంచిది కాదు. కాంగ్రెస్‌పార్టీ వాళ్ల ఆధ్వర్యంలోనే కమిటీ వేయబడింది. మేము సహకరిస్తాము. హౌజ్ కమిటీ వచ్చి మంచి జరిగితే గవర్నమెంట్‌కే ఆ క్రెడిట్ వస్తుంది.

శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, చట్టాన్ని అమలుచేసే విషయంలో ఇక్కడ ఒక ప్రాంతానికి ఒక న్యాయం, ఇంకొక ప్రాంతానికి ఇంకొక న్యాయం కనిపిస్తున్నది. రవీంద్రనాథ్ రెడ్డిగారు కమిట్ చేసింది చాలా హీనమైన నేరం. పంటలకు

సంబంధించిన ఎరువులు కాజేయడం అంటే రోగికి అందవలసిన ఆక్సిజన్ తీసివేయడమే అవుతుంది. ఎరువులు అందక రోడ్‌పైన ధర్నాలు, రాస్తారోకోలు చేసి, చివరకు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు పేపర్లో చూశాము. ఇందులో వివక్ష కనిపిస్తున్నది. పెట్టినకేసును వ్యవసాయ శాఖకు బదిలీ చేశారు. విద్యార్థులకు సంబంధించి ఒక్కొక్కరిపైన వందల కేసులు పెట్టారు. వారు ఏ నేరం చేయలేదు. శాంతియుతంగా ఆందోళన చేశారు. వాళ్లపైన కేసులు పెట్టి అరెస్ట్‌లు చేసి లోపల పెడుతున్నారు. పెట్టిన కేసులు తీసివేయడానికి అరెస్ట్ చేయకుండా ఉండడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. విద్యార్థులపై పెట్టిన కేసులు మరి విద్యాశాఖకు బదిలీ చేస్తారా? విద్యార్థులు ఆందోళనలో పాల్గొన్నపుడు వారు ధ్వంసం చేసినవి విచారణ చేయడానికి ఎవరినన్నా పంపుతారా? రవీంద్రనాథ్ రెడ్డిగారిపై పెట్టిన కేసులు నిర్వీర్యం చేయడానికి విద్యాశాఖకు బదిలీ చేయడం జరుగుతోంది. ఆయనపైన పెట్టిన కేసులతో ఆయనను అరెస్ట్ చేయలేదు. కాబట్టి విద్యార్థులపైన పెట్టిన కేసులు కూడా వెంటనే ఎత్తివేయాలి. నిన్నటి నుండి అక్కడ ఆందోళన జరుగుతున్నది. వందలమంది విద్యార్థులపై వందల కొద్దీ కేసులు పెట్టారు. ప్రభుత్వంతో సంప్రదించి, నిన్న తమరు ముఖ్యమంత్రిగారితో హామీ ఇప్పిస్తానని చెప్పారు. ఆందోళనను విరమింపజేసేందుకు ప్రభుత్వం ఇప్పటికైనా ముందుకు రావాలి. విద్యార్థులపైన పెట్టిన కేసులు ఎత్తివేయాలి. రవీంద్రనాథ్ రెడ్డిగారిని అరెస్ట్‌చేసి, కేసులు పోలీసు ఉన్నతాధికారులతో విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్నాను

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు స్వయంగా విన్నారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటాము.

శ్రీ కె. యాదవ రెడ్డి (అసెంబ్లీ ) : అధ్యక్షా, మన కౌన్సిల్ పునరుద్ధరించబడి మూడున్నర సంవత్సరాలయింది. ఒక్క హౌజ్‌కమిటీ కూడా ఇంతవరకు వేయలేదు. హౌజ్‌కమిటీతో భయపడాల్సిన అవసరం ప్రభుత్వానికి గాని, ఈ హౌజ్‌కు గానీ లేదు. అవసరమైతే, హౌజ్‌కమిటీ వేసి టరమ్స్ అండ్ రిఫరెన్సెస్‌తో బైండింగోవర్‌గా 1, 2, లేక ఒక ఆరుమాసాల సమయం పెట్టండి. హౌజ్‌కమిటీ వేస్తే తప్పులేదు. పెద్ద ఇష్యూ ఏమిటంటే, ఎవరైతే కుట్రలో భాగస్తులో ఆ డిపార్ట్‌మెంట్‌తోనే ఎంక్వయిరీ చేయించడం కరక్టు కాదు. ఇంతకంటే ఘోరమైన విషయం ఇంకొకటి లేదు. ఎట్టి పరిస్థితులలో కూడా హౌజ్‌కమిటీయే దీనికి జస్టిస్ చేయగలుగుతుంది అని ప్రగాఢంగా నమ్ముతున్నాను. హౌజ్‌కమిటీ కావాలి .

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, ఇందులో క్లారిటిగా కేసు నేచర్, మాజీమేయర్. ఆయన స్టేటస్ ఏమిటి? ఎందుకు అరెస్ట్ చేయలేదు? గౌరవ హోంమినిస్టరుగారి ద్వారా ఆశించేది, సమగ్ర దర్యాప్తు. టెరమ్స్ అండ్ రిఫరెన్స్‌కు, హౌజ్ కమిటీకి పోకుండా, కేసు సీరియస్‌నెస్ ఎందుకు డైవర్ట్ అయింది. ఎందుకు కాలయాపన జరిగింది? ఇలాంటి అనుమానాలు ఉన్నాయి. దమ్ముంటే అరెస్ట్ చేయమని చెప్పేవరకు ఫ్రీగా ఎందుకు వదిలివేశారు. మిక్సింగ్‌ప్లాంట్ వ్యవహారం,

ఎరువులు డైవర్ట్‌చేయడం క్రైమ్ అనేది కేంద్రప్రభుత్వ పాలసీగా ఉంది. హౌజ్‌కమిటీ వేసినా మన చేతులలో లేదు. కల్తీ చేయడం క్రైమ్. పట్టుబడినా కూడా ఎరువులకు డైవర్ట్ చేయడం క్రైమ్ కాబట్టి ఈ యాస్పెక్ట్‌లో డీటెయిల్డ్‌గా ఎంక్వయిరీలో హౌస్ అబ్జర్వ్ చేసింది, వ్యవసాయ శాఖ ద్వారా ఈ వివరాలు డైవర్ట్ కాకుండా చూడాలి. మిక్సింగ్ ప్లాంట్ రద్దు చేయాలి, విచారణకు రెకమండ్ చేయండి, అది వేరే ఇష్యూ. క్రిమినల్ కేస్ స్టేటస్ ఏమిటి? ఎందుకు అరెస్ట్ చేయలేదు? ఎందుకు కాలయాపన చేశారు? సీరియస్‌నెస్ ఆఫ్ కేస్ అబ్జర్వేషన్స్, దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఆన్సర్, స్టేట్‌మెంట్ అయింది. The question before the House is which Committee should be constituted. క్వశ్చనవర్ అయింది. ఇపుడే ఆన్సర్ అంటే ఎట్లా?

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, కడపలో జరిగిన ఈ సంఘటన ఏదైతే ఉందో, ఎవరో కంప్లయింట్ ఇస్తే పోలీసు డిపార్ట్‌మెంట్ ఇన్‌వాల్వ్ కాలేదు. స్యుమోటోగా ఇన్‌వాల్వ్ కావడం జరిగింది. ఆ పరిస్థితిలో టివిలో లారీ వదిలివేశారు అని వచ్చినపుడు సి ఐ వెంటనే వెళ్లి లారీని సీజ్ చేసి, ఇన్వెస్టిగేషన్ చేసి, దానికి సంబంధించిన 8 మందిపైన ఎఫ్ ఐ ఆర్ బుక్‌చేసి, అరెస్ట్‌చేశారు. దానిపై దర్యాప్తుకు తహసీల్దారును అపాయింట్‌చేశారు. ఎక్కడనుండి వస్తుంది, దేనికి సంబంధించిందని విచారణ చేసిన తరువాత , బాలాజి ఫెర్టిలైజర్స్‌కు సంబంధించిన వారికి ఎవరెవరు ఉన్నారు అని విచారణ చేసిన తరువాత భాగస్వాములు ఐదుమంది అని తెలిసినపుడు వారిని ఐదుగురిని కూడా ఈ కేసులో ఇన్‌వాల్వ్ చేశాము. ఎఫ్ ఐ ఆర్‌లో వారి ఐదుగురి పేర్లు లేవు ఇన్వెస్టిగేషన్ చేసిన తరువాత వచ్చిన పేర్లు ఈ కేసులో పెట్టాము. ముందు బుక్‌చేసిన తరువాత 420 క్రింద చీటింగ్ కేసు బుక్‌చేశారు. వే బిల్, డిలీవ్ చలాన్ లిస్ట్ ఆ సెక్షన్‌లో పెట్టాము. ఇన్వెస్టిగేషన్ చేసిన తరువాత ఫలానా కంపెనీ దగ్గర నుండి ఫలానావారికి సంబంధించింది అని పోలీసు డిపార్ట్‌మెంట్‌కు సమాచారం వచ్చిన తరువాత మిగిలిన ఐదుగురిని కలుపుతూ, ముందు, 8 వరకు ఉన్నదానిని ఎ, 9 నుండి 13 వరకు ఇన్‌క్లూడ్ చేశాము. దానికి 420 క్రింద చేశాము కాబట్టి ఈ విధంగా చేయడానికి అవకాశం ఉందా లేదా అని లీగల్ ఒపీనియన్ తీసుకున్నాము. ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేయాల్సి వచ్చిందో సభదృష్టికి తేవడం కోసం చెబుతున్నాను. పోలీసు డిపార్ట్‌మెంట్ ఎపిపిని లీగల్ ఒపీనియన్ అడగడం జరిగింది. వాళ్లు ఇచ్చిన డైరెక్షన్ ఏమిటంటే, in view of the investigation done by the Police so far and the available evidence in the case I am of the view that Section 420 of Indian Penal Code can be deleted from the Prosecution case. The Agriculture department is competent to take action against the erring person under Section 6 (a) and 7 of the Essential Commodities Act, 1955. The case may be transferred to the Agriculture department for taking further necessary action in the matter అని చెప్పారు. దానిని బేస్ చేసుకుని అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారికి ఇవ్వడం జరిగింది . ప్రాసిక్యూటర్ ఇచ్చిన సలహామేరకే ఈ కేసును వ్యవసాయ శాఖకు బదిలీ చేయడం జరిగింది.

మ.12.20

ఈ రోజు గౌరవ సభ్యులందరూ మాట్లాడుతున్నారు. ఈ కేసుకు సంబంధించి, ఎవరినీ ప్రక్కకు పెట్టాల్సిన అవసరం లేదు, తప్పించాల్సిన అవసరం లేదని ప్రభుత్వ పక్షంగా చెప్పడం జరిగింది. అందులో ఇన్‌వాల్వ్ అయి వున్న వ్యక్తిని ఎందుకు అరెస్టు చేయలేదని మరీ మరీ మాజీ మేయర్ గారి గురించి ప్రస్తావన చేసారు. 17వ తారీఖు నాడు పోలీసు డిపార్ట్‌మెంట్ ఇందులో ఇంటర్‌ఫియర్ కావద్దని మాకు హైకోర్టు డైరక్షన్ ఇచ్చింది. అయినా కాని లా డిపార్ట్‌మెంట్ యొక్క ఒపీనియన్ తీసుకుని, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు ఫార్వర్డ్ చేయడం జరిగింది. ఈ డిస్కషన్ అయిన తరువాత ఒక వ్యవసాయ శాఖ ఉన్నతాధికారిని ఈ ఇష్యూలో ఎంక్వైరీ చే యిస్తాము. ఆ రిపోర్టు వచ్చిన తరువాత, తప్పు చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడానికి ఈ ప్రభుత్వం వెనుకాడదని తెలియజేస్తున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు : మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో డిపార్ట్‌మెంట్ యాక్షన్ తీసుకుంటుంది, పోలీసు డిపార్ట్‌మెంట్ యాక్టివ్‌గా వుంది, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ యాక్టివ్‌గా వుందని చెప్పారు. ముఖ్యమంత్రిగా రోశయ్య గారు వున్నపుడే దీని మీద అధికారులు యాక్షన్ తీసుకోవడం జరిగింది. దీనికీ ముఖ్యమంత్రి గారికీ సంబంధం లేదు, గవర్నమెంటుకూ సంబంధం లేదు. డిపార్ట్‌మెంట్లు యాక్ట్ చేసాయి. మరి డిపార్ట్‌మెంట్లు యాక్ట్ చేసినపుడు మేయర్ గారు కౌంటర్ అటాక్ చేసి, కావాలనే గవర్నమెంటు నన్ను వత్తిడి చేస్తోంది, నాలో తప్పు లేకున్నా తప్పు పడుతోందని, ముఖ్యమంత్రి గారి పేరు పెట్టి డైరక్ట్‌గా అటాక్ చేసారు. ఇందులో ప్రివిలేజ్ కూడా వుంది. లారీలను పట్టుకోవడం, కేసులు పెట్టడం అధికారుల యొక్క బాధ్యత. వారి బాధ్యతను వారు నిర్వర్తించినపుడు నువ్వు డైరక్ట్‌గా అటాక్‌కు వచ్చావు. కోర్టులో మీ ప్లీడరు సరిగా వాదించకపోవడం వల్ల హైకోర్టు ఆ మాట అంది. లేకపోతే ఆ మాట గవర్నమెంట్‌ను అనదు. హైకోర్టు ఆ మాట అంది అంటే ఇక్కడ అన్నీ తప్పులు జరుగుతున్నాయని అర్థం .

ఎటువంటి కమిటీ వేస్తారనేది నాకు సంబంధం లేదు కాని ఖచ్చితంగా ఇన్‌డెప్త్‌గా ఎంక్వైరీ చేసేందుకు చర్యలు తీసుకోండి. కోట్లాది మంది రైతులు చూస్తున్నారు. మనం ఏమి మాట్లాడుకుంటున్నాం, వారు నిజంగా మన గురించే మాట్లాడుతున్నారా, లేక దొంగల గురించి మాట్లాడుతున్నారా, దొంగలను పట్టుకోవడానికి చూస్తున్నారా, ఇంకా ఫ్రాడ్ చేయండని కోరుకుంటున్నారా అని రాష్ట్ర రైతాంగం చూస్తోంది. అందువల్ల మన రాష్ట్ర రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకుని యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రి గారి మీదా, ప్రభుత్వం మీదా అటాక్ చేసినపుడు మనం ఊరుకుంటే, రేపు ఇంకొక దొంగ బయలుదేరి మళ్లీ అటాక్ చేయవచ్చు.

శ్రీ కె. యాదవ రెడ్డి : డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీతో ఎప్పుడూ న్యాయం జరగదు.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, మంత్రి గారు ఈ విషయం మీద ఇందాక మాట్లాడేటపుడు క్లారిటీతో చెప్పలేదు. ఇప్పుడు ఫర్దర్‌గా మాట్లాడుతూ 420 కేసును తీసివేయడం జరిగిందని చెప్పారు. అంటే టోటల్‌గా దీనిని డైల్యూట్ చేయడం జరిగింది. కేవలం డిపార్ట్‌మెంటల్ యాక్షన్ అంటే అన్‌అఫిషియల్‌గా డ్రాప్ అయిపోయినట్లే. అసలు మేము ఒక వ్యక్తి మీద ఇంత పట్టుదల ఎందుకు పట్టాల్సి వస్తోందంటే, ఈ రాష్ట్రంలో 20 మిక్సింగ్ ప్లాంట్‌లు 14.21 లక్షల టన్నుల కెపాసిటీతో వున్నాయి. వీటిలో 6.5 లక్షల టన్నుల కెపాసిటీ కలిగిన 6 మిక్సింగ్ ప్లాంట్‌లు కడప ఎక్స్ మేయర్ గారివే.

వారు సక్రమంగా చేస్తున్నారా అంటే నేను ఒక ఎగ్జాంపుల్ చెబుతాను. 2010-11 సంవత్సరంలో సెప్టెంబరు 18వ తేదీ వరకూ మిక్సింగ్ ప్లాంట్‌కు సరఫరా చేసిన ఎరువులు 1,34,818 టన్నులు. వాటిని మిక్స్ చేసి, కాంప్లెక్స్ ఎరువులుగా తయారు చేసి, 3.5 లక్షల టన్నుల ఎరువులను రైతులకు పంపిణీ చేయాలి. కాని అట్లా పంచలేదు. కేవలం 1,61,542 టన్నుల కాంప్లెక్స్ ఎరువులను మాత్రమే పంపిణీ చేయడం జరిగింది. మిగిలిన యూరియా అంతా ఎక్కడకు పోయిందంటే, అంతా బ్లాక్ చేస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చిన ఎరువులను మిక్సింగ్ ప్లాంట్‌లో పెట్టి కాంప్లెక్స్ ఎరువులుగా తయారు చేసి రైతులకు ఇవ్వడం లేదు. వారు బ్లాక్ చేస్తున్న విధానాన్ని ప్రెస్ వారు వ్రాసారు. కాబట్టి ఆ ఇన్‌ఫర్మేషన్‌ను సేకరించారు. పోలీసు వారు కేసు రిజిస్టర్ చేయడం జరిగింది. అంతే తప్ప, వారేదో స్యూమోటుగా, వారంతట వారు పరిశోధన చేసి కేసు రిజిస్టర్ చేయలేదు. వారికి భయం .

పేపర్లలో వచ్చింది కాబట్టి వారు పట్టుకున్నారు. ఏది ఏమైనా కేసు డైల్యూట్ చేయబడింది. వేరే కేసులలో ఒక సాధారణ వ్యక్తిని వెంటనే లోపల వేసేస్తారు. మరి ఈయనను ఎందుకు అరెస్టు చేయలేదు? హైకోర్టు ఆర్డర్స్ వచ్చే వరకూ ఎందుకు ఊరుకున్నారు? ఆ అవకాశం ఆయనకు ఎందుకు కల్పించారు? ఈ విషయాలను పరిశీలన చేయాలి. ప్రభుత్వం పరిశీలన చేయడంలో విఫలం అయింది. పోలీసు డిపార్ట్‌మెంట్ వారూ, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారూ భయపడిపోయి, వారిని ప్రాసిక్యూట్ చేయడంలో వైఫల్యం చెందారు. కాబట్టి హౌజ్ కమిటీని వేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

ఇదేదో ఒక వ్యక్తికి సంబంధించింది కాదు. రాష్ట్రానికీ, మన రాష్ట్ర రైతాంగానికీ సంబంధించిన ఇష్యూ కాబట్టి మీరు టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో మిక్సింగ్ ప్లాంట్ల పెర్ఫార్మెన్స్, అందులో జరిగే అవకతవకలు వంటి అంశాలు కూడా చేర్చినట్లయితే ఎంక్వైరీ సక్రమంగా జరుగుతుంది కాబట్టి ఈ ఇష్యూలో స్పెసిఫిక్‌గా హౌజ్ కమిటీని వేయమని మేము డిమాండ్ చేస్తున్నాము. ఆయన మీద హౌజ్ కమిటీ వేస్తే మేము ఏమైపోతామోనని ఇక్కడ చాలా మంది భయపడుతున్నట్లుగా మేము భావిస్తున్నాము. ఈవాళ మనం రైతుల గురించి మాట్లాడుతున్నాము. నిన్న క్వశ్చన్ అవర్ కూడా వాయిదా వేయబడింది. This subject relates to the farmers. రైతులకు సంబంధించిన ఇష్యూ కాబట్టి దీనికి పర్మనెంట్ సొల్యూషన్ కావాలి. దయచేసి హౌజ్ కమిటీ వేయాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: The total House is ceased with the matter.

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి (నామినేటెడ్): అధ్యక్షా, ఈ విషయంలో హౌజ్ కమిటీ వేయడానికి వీలు లేదు. ఆల్‌రెడీ ఎంక్వైరీ జరుగుతున్నది. ఏ కేసైనా రిజిష్టర్ అయినపుడు, ముద్దాయి దొరకనపుడు, ముద్దాయి కోరుకుంటే, కోర్టు వారు యాంటిసిపేటరీ బెయిల్ ఇస్తారు. అవన్నీ ఇప్పుడు జరిగిపోయాయి. ఏ శాఖకు అప్పగించాలో అప్పగించారు, వారి దగ్గర ఇష్యూ వున్నది. వారు ఏ విధంగా చేయాలో ఆ విధంగా చేస్తే బాగుంటుంది. కోర్టు ఆర్డర్ వచ్చింది కాబట్టి దీనిని మనం ఏదో చేసినట్లుగా కనపడ కూడదు. ఇక్కడ చాలా మంది లా చదువుకున్నారు. కోర్టు ఆర్డర్ వున్నపుడు మనం హౌజ్ కమిటీ వేయడం న్యాయం కాదని నేను అనుకుంటున్నాను.

SRI K. YADAVA REDDY: The Court order is not binding on the House.

శ్రీ టి. భానుప్రసాదరావు (కరీంనగర్) : సర్, ఈ కేసును పోలీసు డిపార్ట్‌మెంట్ నుంచి అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేసారు. విద్యార్థులపై పెట్టిన కేసులను కూడా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించాలని నేను కోరుతున్నాను. తక్షణమే, ఇప్పుడే, ఇక్కడే మంత్రి గారు ఆర్డర్ ఇవ్వాలని హోం మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, సభ మూడ్‌ను అర్ధం చేసుకున్నాము కాబట్టి, గౌరవ సభ్యులు మాట్లాడిందంతా విన్నాము కాబట్టి ఉన్నతాధికారులతో ఎంక్వైరీ చేయించి రిపోర్టు వచ్చిన తరువాత ఖచ్చితంగా యాక్షన్ తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేసుకుంటున్నాను.

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

ఒక సీనియర్ ఐఎఎస్ అధికారిని అపాయింట్ చేసి ఎంక్వైరీ చేయిస్తాము. ఎంక్వైరీ రిపోర్టు వచ్చిన తరువాత దానికి సంబంధించి ఎవరు తప్పు చేసినా కఠినంగా వ్యవహరించి ప్రభుత్వం యాక్షన్ తీసుకుంటుందని సభకూ, గౌరవ సభ్యులకూ తెలియజేస్తున్నాను.

12.30 pm

శ్రీ వై. శివరాంరెడ్డి : విద్యార్థుల ఇష్యూ వేరు, ఇది వేరు.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి : అధ్యక్షా, ప్రశ్నోత్తరాలలో వచ్చినటువంటి ఒక ప్రశ్న ఆధారంగా ప్రభుత్వ పరంగా హోమ్ మినిస్టర్ గారు సమాధానం చెప్పడం జరిగింది. సభ్యులు వారి వారి అభిప్రాయాలను చెప్పడం జరిగింది. రెండవ సారి, మూడవ సారి సమాధానం చెప్పవలసి వచ్చినప్పుడు చాలా catagorical గా హోమ్ మినిస్టర్ గారు అన్ని విషయాలను, ఎక్కడా డీవియేట్ అవకుండా సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. పోలీసు శాఖ తప్పు చేసింది. ఈ కేసును నీరుగార్చారు అని సభ్యులు మాట్లాడారు. అది వాస్తవం కాదని మినిస్టర్ గారు చాలా స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది. ఈ విషయంలో తేదీల వారీగా సభ ముందు అన్ని

వివరాలను పెట్టడం జరిగింది. 14 వ తేదీన పోలీస్ ఇన్స్‌పెక్టర్ అక్కడ ఉన్నటువంటి లారీలను పట్టుకొని, సరుకును సీజ్ చేసి తీసుకురావడం జరిగింది. అప్పుడున్నటువంటి సందర్భంలో ఎఫ్.ఐ.ఆర్ ప్రకారం 8 మందిని పట్టుకోవడం జరిగింది. డ్రైవర్లు, లారీలకు సంబంధించిన వారిపై ఎఫ్.ఐ.ఆర్ బుక్ చేయడం చేయడం జరిగిందని స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది. ఈ మెటీరియల్, ఫెర్టిలైజర్స్ ఎక్కడివి అని విచారణ చేసిన తరువాత, అది ఒక పర్టిక్యులర్ కంపెనీవి అని ఇన్వెస్టిగేషన్‌లో తేలిన తరువాత ఈ కంపెనీ ఎవరిదీ, దీనికి సంబంధించిన పార్ట్‌నర్స్ ఎవరు, దీని డాక్యుమెంట్స్ ఏమిటి అనే వివరాలను సేకరించడం జరిగింది. పోలీసు శాఖకి 16 వతేదీన ఆ డాక్యుమెంట్స్, కంపెనీ ఓనర్లు ఎవరనే వివరాలను తెలియపరచడం జరిగింది. అయిదు మంది పార్ట్‌నర్స్ పై 16 వ తేదీన పోలీసు శాఖ నిర్ణయం తీసుకొని వెంటనే వారిపై కేసు బుక్ చేయడం జరిగింది. వారిపై ఎటువంటి పోలీసు చర్య తీసుకోకూడదని 17 వతేదీ ఉదయం హైకోర్టు నుండి ఆదేశాలు వచ్చాయి. తరువాత ప్రాసిక్యూటర్‌కి లీగల్ ఒపీనియన్ నిమిత్తం హోమ్‌శాఖకు పంపించడం జరిగింది. కడప జిల్లాకు చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ లేక అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లీగల్ ఒపీనియన్ ఇచ్చారు. దానిని హోమ్ మినిస్టర్ గారు చదివి వినిపించడం జరిగింది.

అధ్యక్షా, నేను ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. పోలీసు శాఖ అనేది మన రాష్ట్రంలో చాలా wide - spread department. ఇది అన్ని ప్రాంతాలలో ఉంది. ఎక్కడైనా ఇల్లీగల్ యాక్టివిటీస్ జరిగినప్పుడు పోలీసు శాఖ వాటిని పట్టుకోవడం, సీజ్ చేయడం, అరెస్ట్ చేయడం వంటివి చేసి సంబంధిత శాఖలకు బదలాయించడం మన రాష్ట్రంలో జరుగుతోంది. ఏ ప్రభుత్వం ఉన్నా ఈ విధంగానే జరుగుతోంది. రెడ్ స్యాండిల్ పట్టుకుంటే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కి ట్రాన్స్‌ఫర్ చేస్తారు. అలాగే అగ్రికల్చర్ ప్రాడక్ట్స్ సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్‌కి పంపిస్తారు. రైస్, ఆయిల్ సీజ్ చేసినప్పుడు ఆ శాఖకి పంపిస్తారు. ఈ విధంగా సంబంధిత శాఖలకు వాటిని బదలాయించి ఎసెన్షియల్ కమొడిటీస్ యాక్ట్ అట్రాక్ట్ అవుతుందా, క్రిమినల్ యాక్ట్ అట్రాక్ట్ అవుతుందా చూసుకొని, లీగల్ ఒపీనియన్ ప్రకారం హోమ్ శాఖ, దీనిని ఎసెన్షియల్ కమొడిటీస్ చట్టం క్రింద, వ్యవసాయ శాఖ దీనిపై పూర్తిగా అధ్యయనం చేసి, ఇన్వెస్టిగేట్ చేసి దీని మీద మీరు చర్య తీసుకోండని చెప్పడం జరిగింది అని మంత్రి గారు చెప్పారు. లీగల్ ఒపీనియన్ క్రింద జరిగిన వ్యవహారమే తప్ప ఇదేదో పోలీస్ శాఖ లేక రాష్ట్రప్రభుత్వం స్వయంగా తీసుకున్న నిర్ణయం కాదు.

అధ్యక్షా, ప్రభుత్వం ఈ విషయంలో ఎవరికో కొమ్ము కాసే అవకాశం ఉండదు. ఎవరినీ రక్షించే ప్రయత్నం చేయలేదు. కడప మాజీ మేయర్ అయిన రవీంద్రనాథ్ రెడ్డి గారి గురించి మాట్లాడారు. ఆయన పై కూడా కేసు రిజిస్టర్ చేయడం జరిగింది. ఆ కంపెనీ డాక్యుమెంట్ వచ్చిన వెంటనే, ఉన్నటువంటి అయిదుగురిలో మొదటి వ్యక్తిగానే ఆయన పై కేసు రిజిస్టర్ చేయడం జరిగింది. ఆయన్నీ వదిలి పెట్టలేదు. ఈ కేసు అలాగే ఉంది. కేసు నుండి ఏ ఒక్కరినీ తప్పించలేదు. ఈ ఫ్యాక్టరీ ఎవరిదో తెలుసుకున్న తరువాత కేసు బుక్ చేయడం జరిగింది. అయిదుగురూ ఈ కేసులో ఉన్నారు. ఈ కేసు మొత్తం మీద వ్యవసాయ శాఖకు సంబంధించింది. వ్యవసాయ శాఖ కింది అధికారులు సరిగ్గా చేయరు అనే వారి ఆందోళన రాష్ట్రప్రభుత్వం అర్థం చేసుకుంది కాబట్టి హోంశాఖ మంత్రి గారు స్పష్టంగా చెప్పడం జరిగింది.

సీనియర్ ఐ.ఏ.ఎస్ స్థాయి అధికారిని, దీనిపై పూర్తిగా సమీక్షించమంటాను, దానిపై ఇన్వెస్టిగేషన్ చేయమంటాను, ఆ రిపోర్టు ప్రభుత్వానికి అందిన వెంటనే ఎవరు తప్పు చేసిన, ఏ ఒక్కరినీ వదిలి పెట్టే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు, ఎవరినీ కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు అని అన్నారు. ఎవరు దోషులని తేలినా, criminal conspiracy కి ఎవరు బాధ్యులైనా వదలము. ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ క్రింద లేక క్రిమినల్ యాక్ట్ క్రింద వారిపై కేసులు పెట్టి చర్య తీసుకుంటామని చాలా స్పష్టంగా రాష్ట్రప్రభుత్వం ముందుకు వచ్చి చెప్పినప్పుడు సభ్యులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ప్రభుత్వం తీసుకున్న చర్యలు సజావుగా ఉన్నాయి. ప్రభుత్వం పై ఛాలెంజ్ చేశారనో లేకపోతే అప్పుడున్నటువంటి ముఖ్యమంత్రి గారి పైనో, మంత్రి వర్గం పై ఛాలెంజ్ చేశారనంటే ....

అధ్యక్షా, చాలా మంది ఇవ్వాళ మీడియా ద్వారా ఛాలెంజ్‌లు, ప్రతి ఛాలెంజ్‌లు చేస్తున్నారు. అవి మనం రోజూ చూస్తున్నాము. వాటి పై ఈ సభలో చర్చించి, వాటికి ప్రభుత్వం బాధ్యత తీసుకొని జవాబు చెప్పాలంటే సరైనది కాదని నా ఉద్దేశ్యం. అధ్యక్షా ఇవ్వాళ ఏదైతే ............

(శ్రీ కె.యాదవరెడ్డి చే అంతరాయం)

ఒక్క నిమిషం యాదవ రెడ్డి గారూ. దయచేసి వినండి. హౌజ్ కమిటీ కావాలని సభ్యులు ఏదైతే డిమాండ్ చేశారో, ఆ హౌజ్ కమిటీ వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. మేము హౌజ్‌కమిటీ వేయవలసిన అవసరం లేదు. ఇది చాలా చిన్న విషయం. హై లెవల్ ఎంక్వయిరీలో వచ్చిన నివేదికను ఆధారం చేసుకొని, ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్‌ను ఆధారం చేసుకొని చర్య తీసుకుంటాము, ఎవరు తప్పు చేశారని ప్రభుత్వం భావిస్తుందో , ఆ రిపోర్టు ఆధారంగా చర్య తీసుకుంటామని హోం శాఖా మంత్రి గారు చెప్పిన విషయమే ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన. ఇక తమరు ఈ సభను కొనసాగించవలసిందిగా కోరుతూ హౌజ్ కమిటీకి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా లేదని గౌరవసభ్యులకు స్పష్టంగా చెబుతున్నాను.

శ్రీ కె. యాదవ రెడ్డి : అధ్యక్షా, మా ఆవేదన, మా భయం అంతా ఒక్కటే. ఫైనాన్స్ మినిస్టర్ గారు రిప్లై ఇచ్చారు. ఏ వ్యక్తి అయితే ఇందులో ఇన్‌వాల్వ్ అయి ఉన్నాడో అతను స్వయంగా చీఫ్ మినిస్టర్ పై, చీఫ్ మినిస్టర్ ఆఫీసు పై ఛాలెంజ్ చేశారు. ఆ విధంగా ఛాలెంజ్ చేసిన వ్యక్తి పై ఒక ఆఫీసరు వెళ్లి ఎంక్వయిరీ చేయలేడు. మా భయం అంతా అదే. ప్రభుత్వం తప్పు చేస్తుంది, భయపడుతుంది అని అనేవాళ్లు అనొచ్చు కాని నేను అలా అనడం లేదు. ఆ వ్యక్తి ఎవరైతే ఉన్నారో, ఆయనకు ఏ ధైర్యం ఉందో కాని ముఖ్యమంత్రి గార్ని ఛాలెంజ్ చేశారు. అటువంటి వ్యక్తి పట్ల ఒక అధికారి వెళ్లి ఎంక్వయిరీ చేస్తారని అనుకోవడం కల్ల. అది జరగని పని. కాబట్టి ప్రభుత్వం పట్టుదలకు పోకుండా హౌజ్ కమిటీ వేసి ఎంక్వయిరీ జరిపించాలి.

12.40 pm

శ్రీ పాలడగు వెంకట్రావు : అధ్యక్షా, ఈ ప్రభుత్వం గతంలోనూ, ఇప్పుడు కూడా మాకు సంబంధించింది. గత ముఖ్యమంత్రి గారూ, ఇప్పటి ముఖ్యమంత్రి గారు కూడా నా లీడరు. ఇప్పుడున్న మంత్రి గారు కూడా గతంలో కూడా మంత్రిగా ఉన్నారు. కడప మేయర్ వాళ్లను సవాల్ చేశారనే దాని మీద మేము ఆవేదన పడుతున్నాం. వారు ఆవేదన పడడం లేదంటే really I am sorry.

(ప్రతిపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

మంత్రులు ప్రతి రోజూ ప్రజల ముందుకు వెళ్లాలి. సవాలు చేసిన వారు ఎవరనేది ఇక్కడ గమనించాలి. స్టూవర్టుపురంలోని ఒక దొంగ ఛాలెంజ్ చేస్తే మేము ఏమి ఆవేదన పడం. కాని, ఇక్కడ ఛాలెంజ్ చేసింది ఒక మేయర్. He is not a small man. ప్రభుత్వంలో ఒక బాధ్యత గల మేయర్‌గా ఆరోజున ఉన్న వ్యక్తి మన ముఖ్యమంత్రిని, మన ప్రభుత్వాన్ని ఛాలెంజ్ చేశారు. మిగిలిన కేసులలో లాగా, ముఖ్యమంత్రి గారిని కాని, హోం మంత్రి గారిని, మంత్రి గారిని కాని, హోం డిపార్ట్‌మెంట్‌ను కాని, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌ను కాని మేము తప్పు పట్టలేదు. మీరు మొత్తం రికార్డులను పరిశీలించినా, ఎక్కడా కూడా ఆ డిపార్ట్‌మెంట్లను తూలి ఒక మాట కూడా అనలేదు. మా కన్సర్న్ ఎందుకంటే.. నిన్నటి ప్రభుత్వం మాదే, ఈనాటి ప్రభుత్వం మాదే కాబట్టి మేము బాధ్యులం. అలాంటి పరిస్థితులలో, ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని సవాలు చేసినటువంటి వ్యక్తి మీద ఎటువంటి కనికరం అనేది కుదరదు, కుదరదు. ప్రభుత్వం అలా ఉండడమనేది న్యాయం కాదు. ఆ విధంగా ఉండడమేది ప్రభుత్వానికి సరైన స్ట్రెంగ్త్ కాదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఆ రోజున మేయర్‌గా ఉన్న ఒక వ్యక్తి ప్రభుత్వాన్ని సవాలు చేశాడు కాబట్టి, ఈ విషయంలో ఏ విధమైన నిర్లిప్తతకు అవకాశం ఇవ్వడానికి వీలు లేదనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, I really appreciate the concern. We are also concern. గతంలో కడప మేయర్‌గా ఉన్న రవీంద్రా రెడ్డి గారు ముఖ్యమంత్రిగా రోశయ్య గారు ఉన్నప్పుడు చేసిన వ్యాక్యల మీద అప్పుడే పత్రికల ద్వారా ఖండించడం జరిగింది. it's not that we are not silent spectators. అయితే, ప్రస్తుత పరిస్థితులలో తప్పు చేసిన వారెవరిని కూడా ఉపేక్షించే ప్రసక్తి లేదని గౌరవ హోం మంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. There is a system. As per the Essential Commodities Act, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ విచారణ జరుపుతున్న ప్రస్తుత అంశంలో కడప మేయర్ మీద కూడా కేసులు ఉన్నాయని చెప్పడం జరిగింది. Cases are already existing but, at the appropriate time we will initiate action ప్రభుత్వం మా మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని ఆ రోజు ఆయన ప్రభుత్వం మీద నిందలు వేసిన సందర్భంలో కూడా కాంగ్రెస్ కాని, తెలుగు దేశం కాని, ఏ పార్టీలోని వారి పైన కూడా ప్రభుత్వానికి ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలు లేవని చెప్పడం జరిగింది. సుధాకర రెడ్డి గారు చెప్పినట్లుగా.. రైతులకు సంబంధించిన ఎరువుల విషయంలో ఒక పర్టిక్యులర్ ఏజెన్సీ చేస్తున్న తప్పులన్నింటిని ప్రభుత్వం వెలికి తీసిన తరువాత ప్రభుత్వ పరంగా తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలతో పాటు, దీనిలో ఉన్నటువంటి బాధ్యులైన ఏ వ్యక్తులను ఉపేక్షించే ప్రశ్న ఉత్పన్నం కాదని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అంటే.. ఒక వ్యక్తిని ఇప్పటికిప్పుడే అరెస్ట్ చేయండంటే .. ఉన్న ప్రొసీజర్‌ను అడాప్ట్ చేస్తూ, వారిపై చర్య తీసుకోవడం ఇప్పటికే జరుగుతోంది. అప్పుడే ఎందుకు అరెస్ట్ చేయలేదని దాడి వీరభద్రరావు గారు అడగడం జరిగింది. అరెస్ట్ చేయడానికి ముందే అతను యాంటిసిపేటరీ బెయిల్ తీసుకున్నాడు కాబట్టి ఆరోజు ప్రభుత్వ చేతులు టైట్ అయ్యాయి. విచారణ పూర్తయిన తరువాత పోలీస్ డిపార్ట్‌మెంట్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్లు రెండూ కలిసి తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. యాదవ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు, విషయాన్ని డీవియేట్ చేస్తున్నారు.

Sri D. Nagendar: I am not deviating, Yadav Reddy Garu.

శ్రీ కె. యాదవ రెడ్డి : అధ్యక్షా, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ద్వారా న్యాయం జరగదని నేను చెప్పిన దానికి ఆన్సర్ చెప్పమనండి. ఒక సీనియర్ అధికారి చేత విచారణ చేయిస్తామని అంటున్నారు. కాని, దాని వల్ల న్యాయం జరగదు. ఎందుకంటే.. ఆ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న చాలా మంది అధికారులతో కుమ్మక్కై జరిపినది ఇది. కాబట్టి, ఆ డిపార్ట్‌మెంట్‌లోని ఎంత పెద్ద స్థాయిలో ఉన్న ఆఫీసర్ చేతనైనా విచారణ జరిపించినా న్యాయం జరగదు కాబట్టి హౌజ్ కమిటీ వేయాలని మేము కోరుతున్నాము. ఒకవేళ హౌజ్ కమిటీ వేయడానికి ప్రభుత్వానికి ఏమైనా ఇబ్బంది ఉంటే కనుక, జుడీషియల్ ఎన్క్వైరీ వేయండి. కాని, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌తో విచారణ అనేది కుదరదు. దాని వల్ల న్యాయం జరగదు.

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, ఇక్కడ యాదవ రెడ్డి గారి అభిప్రాయంతో ఏకీభవించడం లేదు. హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఎవరైతే ఉంటారో వారి చేత ఎన్క్వైరీ చేయించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆయన చెప్పిన ప్రకారం.. దీని మీద ఈరోజు ఇంత పెద్ద ఎత్తున చర్చ జరిగిన తరువాత, do you think that the officer also will do some mischief in this? సభలో ఇంత మంది సభ్యులు ఇంత పట్టుదలతో ఉన్న ఈ సందర్భంలో, ఇంతమంది వాచ్ చేస్తున్న ఈ సందర్భంలో, How can you expect that the Officer can divert and try to dilute?

శ్రీ కె. యాదవ రెడ్డి : అధ్యక్షా, జుడీషియల్ ఎన్క్వైరీ వేయడానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఏమి ఉంది?

Sri D. Nagender: There is a system. ప్రతి దానికి హౌజ్ కమిటీలు వేసుకుంటూ పోతే, లిమిట్ ఎక్కడుంటుంది? అన్నింటికి హౌస్ కమిటీలు వేస్తే సభలో ఎవరూ ఉండరు. That is the problem.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు, సభ్యులను అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారు. హౌజ్‌కమిటీలు వేస్తే, హౌజ్‌లో ఎవరుండరని మాట్లాడుతున్నారు. ఇది సభ్యులను అగౌరవ పరచే విధానం.

శ్రీ కె. యాదవ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు ఒక అధికారిని నమ్ముతారంట కాని, హౌజ్‌ను నమ్మరంట.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, హౌజ్‌ను నమ్మమని మంత్రి గారికి చెప్పండి.

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, వాస్తవంగా నా ఉద్దేశ్యం అది కాదు. నేను ఏమన్నానంటే.. ప్రతి దానికి హౌజ్‌కమిటీ వేస్తే సభలో ఎవరు ఉండరని. But don't mistake me. ఎవరిని హర్ట్ చేయాలని కాదు. I express my regret.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, గతంలో కూడా జాయింట్ సభ్యులతో వేసిన కమిటీలున్నాయి. శాసన మండలి నుండి వచ్చిన కమిటీ సభ్యులందరూ కూడా చాలా చక్కగా హాజరవుతున్నారని గతంలో కిరణ్ కుమార్ రెడ్డి గారు స్పీకర్‌గా ఉన్న సందర్భంలో అభినందించిన విషయాన్ని గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. శాసన మండలి సభ్యులు దీనికి న్యాయం చేస్తారు కాబట్టి సభ్యులను నమ్మండి. ఇంతమందిమి కలిసి దీనిపై ఈ విధంగా బాధ పడుతూ, ఈ అంశాన్ని బయటకు తీసుకురావాలనీ, నిజానిజాలను నిగ్గు తేల్చాలనే ఉద్దేశ్యంతో అడుగుతున్నాం. మాకు ప్రభుత్వ అధికారుల మీద విశ్వాసం పోయింది. విశ్వాసం పోయినటువంటి పరిస్థితులు రావడం జరిగింది. అగ్రికల్చర్ డిపార్టుమెంట్ వాళ్ల కొల్యూజన్‌తోనే ఇది జరిగింది. దొంగ చేతికి తాళం ఇచ్చినట్లు.. ఎవరైతే ముద్దాయిలో ఆ ముద్దాయిల చేతికే కేసు అప్పగిస్తే న్యాయం ఏమి జరుగుతుంది? పోలీస్ డిపార్ట్‌మెంట్ ఫేయిల్ అయింది కాబట్టి, ఎట్టి పరిస్థితులలోను హౌజ్ కమిటీ ఒక్కటే దీనికి పరిష్కార మార్గం. హౌజ్ కమిటీని నమ్మండి. గౌరవ సభ్యులను విశ్వాసంలోకి తీసుకోండి. రైతుల తాలూకు సంక్షేమం దృష్ట్యా అయినా సరే, ఈ క్రిమినల్ కేసు తాలూకు బండారాన్ని బయట పెట్టడానికి హౌజ్ కమిటీని వేయడానికి ముందుకు రావలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

శ్రీ కె.ఆర్. అమోస్ (అసెంబ్లీ): అధ్యక్షా, రైతులకు న్యాయంగా అందవలసిన ఎరువులు మిక్స్‌డ్ ప్లాంటు ద్వారా ప్రక్క దారి పట్టింది. ఇక్కడ అన్యాయం జరిగింది కాబట్టి దీని మీద చర్య ఉండాలనే పద్ధతిలో సభ్యులు మాట్లాడడం జరుగుతోంది. కాని, ఈ ప్రభుత్వం, మన ప్రభుత్వం ప్రజలకు, రైతులకు తప్పకుండా నమ్మకం కలిగించాల్సి ఉంది. ఎవరు ఎటువంటి తప్పు చేసినా, ఎరువులు దారి మళ్లినా.. ప్రజలను, రైతులను కాపాడడానికి ప్రభుత్వం ఉందనే నమ్మకాన్ని క్రియేట్ చేయవలసిన అవసరం ఉంది కాబట్టి దీని మీద ప్రభుత్వం స్పందించవలసిన అవసరముంది.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత చాలా హౌజ్ కమిటీలు వచ్చాయి. ఈ కమిటీలు సమర్పించిన రిపోర్టులు చాలా వరకు కోల్డు స్టోరేజీలలోనూ, స్ట్రాంగు రూంలలోనూ ఉన్నాయి. తరువాత ప్రశ్నలో గత కమిటీల రిపోర్టుల పెండింగు గురించి మాట్లాడే అవకాశం ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు మరల అదే.. హౌస్ కమిటీల నివేదికలు కోల్డు స్టోరేజీలో ఉన్నాయని మాట్లాడుతున్నారు.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ మీద వేసిన హౌస్ కమిటీ రిపోర్టు మొదలు ఇంకా చాలా రిపోర్టులు స్ట్రాంగు రూంలలో ఉన్నాయి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, అది ప్రభుత్వం తాలూకు అసమర్థత.

Mr. Chairman: Chengal Rayudu, come to the point.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, ఇప్పుడు వయా మీడియా సొల్యూషన్‌గా ఒక అధికారి ద్వారా నివేదిక తీసుకువచ్చి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోంది. దీనిని మనం స్వాగతిద్దాం. న్యాయం జరగని పక్షంలో, అప్పుడు సభ్యులు అడుగుతున్న దానిపై చర్య తీసుకోవచ్చు. We have to appreciate the Government's stand on this issue. That is only my suggestion.

12.50pm

శ్రీ బి. వెంకటేశ్వర్లు : ఇంత సీరియస్‌గా చర్చ జరుగుతూ ఆల్‌మోస్ట్ సభ్యులందరూ దీనిపై సభాసంఘం వేయవలసిందిగా వలసిందిగా కోరుతున్నా, ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోంది? ఎందుకు భయపడవలసిన అవసరం వచ్చింది స్వయంగా ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని ఛాలెంజ్ చేసిన వ్యక్తి మీద ఎన్‌క్వైరీ చెయ్యడానికి మరో అధికారిని నియమించవలసిన అవసరం ఎందుకు? ప్రభుత్వం ప్రతిష్ట పోకుండా, సభా సంఘాన్ని వేయవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ ప్రభుత్వ ఆలోచనా, ప్రభుత్వ నిర్ణయం తెలిసిన తరువాత కూడా, వారు ఆందోళన వ్యక్తం చేయడం జరుగుతోంది. ఒక అధికారి ఎన్‌క్వైరీ, ఇన్వెస్టిగేషన్ చెయ్యడానికి అవకాశముంటుందా అని సభ్యులు శ్రీ యాదవ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు. నేను తమ ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేసేదేమంటే, ఇది ప్రభుత్వ నిర్ణయం. ప్రభుత్వ నిర్ణయంలో ప్రభుత్వ అధికారులు కూడా భాగస్వాములే. ఇందులో ధైర్యం ఉందా లేదా అనే ప్రసక్తి రాదు. ప్రభుత్వ చట్టాల ప్రకారం సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించి, వారికి పూర్తి అధికారాలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. అందులో ఎటువంటి ఆందోళన అక్కర్లేదు. ప్రభుత్వంలో భాగస్వాములైన అధికార యంత్రాంగం చట్ట ప్రకారం వారికున్న విధి విధానాలను అనుసరించి, ప్రభుత్వానికి సమగ్రమైన నివేదికను ఇవ్వమని మళ్లీ చెప్పడం జరుగుతుంది. ఇవాళ మీరు ఎవరితో ఆందోళనలు వెలిబుచ్చారో, తమరు కోరిన terms of references కావాలని కోరారో, వాటన్నింటినీ అధికారుల ద్వారా ఎన్‌క్వైరీ చేయించి నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుంది. ఏ ఒక్కరినీ వదిలి పెట్టాలనే ఉద్దేశం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదని స్పష్టంగా మరోసారి తమ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారామారావు : ఇప్పటివరకూ శిక్షించకపోవడం వల్లనే ఇదంతా జరిగింది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాల గురించి పత్రికలలో చూసి, మన రాష్ట్ర గవర్నరు గారు పేపర్లో ఒక ప్రకటన చేశారు. ప్రత్యేకించి అవినీతి, అక్రమాల మీద ఒక సెషన్‌ను నడపవలసిన అవసరం ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితులలో, ఏది ఏమైనప్పటికీ అవినీతి, అక్రమాలపై రకరకాలైనటువంటి అభిప్రాయాలు వస్తున్నాయి. ఇటువంటి సందర్భంలో ప్రభుత్వం బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు, ఎన్‌క్వైరీలు విఫలమయినప్పుడు హౌజ్ కమిటీని వేయవలసిన బాధ్యత తప్పనిసరిగా చట్ట సభలు తీసుకోవలసిన అవసరం ఉంది. చట్ట సభలకు బాధ్యత ఉంది.

(అంతరాయం)

SRI DADI VEERABHADRA RAO: I am not yielding sir,

శ్రీ దానం నాగేందర్ : సార్, I have strong objection.... రైతులు, రైతుల సమస్యలపై ఈ ప్రభుత్వానికి ఎంత కనసర్న్ ఉందో రాష్ట్రమంతటికీ తెలుసు. తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం పాలనపై ఒక్క హౌజ్ కమిటీ అయినా వేశారా? It is really unfortunate రాష్ట్రంలో అవినీతి గురించి చెప్పడం మొదలు పెడితే తెలుగుదేశం పార్టీ అన్నింటిలో అగ్రస్థానంలో ఉంటుంది. ఈ ప్రభుత్వం చాలా విశాలమైన దృక్పథంతో సభ్యులు చెప్పిన విషయాలపై ముందుకు వచ్చింది. చాలా సౌమ్యంగా మాట్లాడుతుంటే you should not take advantage.

శ్రీ దాడి వీరభద్రరావు : మీకు దమ్ముంటే 16 సంవత్సరాల పాలనపై ఎన్క్వైరీ వేయండి. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే 16 సంవత్సరాలకు ఎన్క్వైరీ వేయించండి.

(అంతరాయం)

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి వచ్చి we want House Committee అంటూ నినాదాలివ్వసాగారు.)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్ష, గౌరవ ప్రతిపక్ష నాయకుడిని, ఇతర సభ్యులను వారి వారి స్థానాలలో కూర్చోమని అభ్యర్థిస్తున్నాను.

(అంతరాయం)

మ. 1.00

(ప్రతిపక్ష పార్టీల సభ్యులు పోడియం వద్ద we want House Committee అని నినాదాలు చేయసాగారు)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులందరినీ వారి వారి స్థానాలలో కూర్చోమని రిక్వెస్ట్ చేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులను వారి వారి స్థానాలలో కూర్చోవలసిందిగా కోరుతున్నాము.

(అంతరాయం)

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు బ్లాక్‌మెయిలింగ్ విధానం రద్దు అవ్వాలి అని నినాదాలు ఇవ్వసాగారు...)

(అవినీతి ప్రభుత్వం గద్దె దిగాలి అంటూ గౌరవ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు...)

SRI POTLA NAGESWAR RAO (Khammam): We want House Committee.

MR. CHAIRMAN : Now, the House then adjourned for 15 minutes.

(The House then adjourned at 1.03 p.m)

మ . 1 . 20

( విరామానంతరం సభ తిరిగి మ. గం. 1 .24 ని . లకు ప్రారరభమయింది)
( గౌరవ అధ్యక్షులు అధ్యక్షస్థానంలో ఉన్నారు )

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సార్, తమరు రూలింగ్ ఇవ్వండి.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి : అధ్యక్షా, తమద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకులను కోరేది, ప్రభుత్వపక్షంగా చెప్పేది..... వారు వినాలి, వారి స్థానాలలో కూర్చుని వింటే బాగుంటుందని కోరుకుంటున్నాను . ప్రతిపక్ష నాయకులు మా విజ్ఞప్తిని మన్నించాలని కోరుతున్నాను .

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మంత్రులు మాట్లాడేప్పుడు మేము కూర్చోవడం సంప్రదాయం. మేము మాట్లాడేప్పుడు కూడా వారు కూర్చునే పద్ధతి ఉండాలి. మధ్యలో మంత్రులు లేస్తున్నారు. వాళ్లు మాట్లాడుతారు.. మేము మాట్లాడుతుంటే కూడా మా మైక్ కట్ చేసి మీరు వారికి అవకాశం ఇస్తున్నారు. ఏ మినిస్టరు మాట్లాడినా మేము గౌరవిస్తున్నాము. మేము మాట్లాడిన తరువాత వారు కంటిన్యూ చేయవచ్చుగాని, మధ్యలో మా మైక్ కట్ చేసి వారికి ఇవ్వడం కరక్ట్ కాదు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ప్రశ్నోత్తరాల సమయం దాటి చాలా సేపయింది. తమద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకులను .......

మిస్టర్ ఛైర్మన్ : ఐ సెడ్ ..........

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అయినా సభ సజావుగా జరిగేదానికి అందరూ సహకరించాల్సిన అవసరం ఉంది. తమరిద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకులను కోరేది, ఈరోజు రాష్ట్ర రైతాంగం అంతా కూడా చట్టసభలలో ఏమి జరుగుతున్నదో చూస్తున్నారు. ఇటీవల వచ్చిన భారీ వర్షాలు, తుఫానుల వలన రాష్ట్రం అతలాకుతలం అయింది. అనేక జిల్లాల్లో ప్రాథమిక అంచనాల మేరకు 25, 27 లక్షల ఎకరాల్లోని పంట నీటిపాలై అగమ్యగోచరంగా ఉంది. ప్రభుత్వం ఏమిచేస్తుంది, శాసనసభ, మండలి సభల నుండి ఊరట కలిగించే ఆలోచనావిధానం ఏమన్నా వస్తుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు. అందుకే ప్రశ్నోత్తరాల సమయం నిన్న వాయిదావేసి అన్ని ప్రతిపక్షాలతో కలిసి దీనికి ప్రాధాన్యత ఇచ్చి చర్చించాలని రెండు హౌజ్‌లలో కూడా అనుకున్నాము. ఆ చర్చ అలాగే వెనక్కుపోతుంది .

రాష్ట్ర రైతాంగం మొన్నటినుండి కూడా ప్రభుత్వం నుండి ఎటువంటి ఊరట లభిస్తుందా అని ఎదురుచూస్తున్నారు. అందువలన గౌరవ ప్రతిపక్ష నాయకులు, ఇతర ప్రతిపక్ష నాయకులను కోరేది, రైతాంగ సమస్యల పైన చర్చ ప్రారంభించాము. దానిని తిరిగి కొనసాగించండి. చర్చ సారాంశం రాష్ట్రంలో కొన్ని కోట్లమంది రైతుల ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. దానివలన ప్రభుత్వం చేసే ఏ నిర్ణయమైనా, మీరుచేసినా, ప్రభుత్వంగా మేము చేసినా కూడా, రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోడానికి అవకాశం ఉంటుంది. దయచేసి చర్చ కొనసాగించాలని తమద్వారా అన్నిపార్టీల నాయకులను కోరుకుంటున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, రాష్ట్ర రైతాంగానికి అందాల్సిన ఎరువులు, విత్తనాలలో అన్యాయం జరుగుతున్నది. వారికి దక్కాల్సిన ఎరువులు, విత్తనాలు కొంతమంది వ్యక్తుల పాలయ్యే పరిస్థితి జరుగుతున్నది. ఇది కూడా రైతులకు సంబంధించిన సమస్యే. రైతుల కన్సరన్ ఇందులో ఉంది. రైతుల సమస్య కాబట్టే గట్టిగా పట్టుకోవడం జరుగుతున్నది. అనేక విధాలుగా ప్రయత్నం చేస్తున్నాము. రైతులను ఆదుకోడానికి ఈ సమస్యను ప్రస్తావించడం జరుగుతోంది. రాష్ట్ర రైతాంగానికి అందవలసిన ప్రయోజనాలు, ఒకరిద్దరి చేతులలోకి వెళుతున్నాయనే గట్టిగా పట్టుకోవడం జరుగుతున్నది. దీనిపై న్యాయ విచారణ కావాలి. న్యాయం చేయాలంటే హౌజ్‌కమిటీ వేయాలని మా అభిప్రాయం. ఇందులో ప్రభుత్వం వైఫల్యం చెందుతున్నది. ప్రభుత్వం ఇందులో ప్రెస్టేజ్‌గా తీసుకోవలసిన అవసరం ఏమిటి? మీ సభ్యులే అందులో న్యాయపరంగా చేసేవారు ఉంటారు. టరమ్స్ అండ్ రెఫరెన్స్, రైతుల ప్రయోజనాలను డిసైడ్ చేయడం జరుగుతుంది. గవర్నమెంట్ ప్రెస్టేజ్, పట్టుదల, మొండితనానికి పోకుండా, హౌజ్‌కమిటీ వేయడానికి ముందుకు రావాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సార్, అత్యంత న్యాయమైన సమస్యను మేము అడిగాము.

మిస్టర్ ఛైర్మన్ : వారు చెప్పేది కూడా వినండి . లేకపోతే ఐ విల్ ............

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : మీరు ఏమి చేయదలచుకుంటే అది చేయండి.

మిస్టర్ ఛైర్మన్ : అయామ్ వెరీ కీన్ ............

శ్రీ పి . నాగేశ్వర రావు : మావైపు నుండి నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను . దానిపైన వారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత................

మిస్టర్ ఛైర్మన్ : చెప్పిన తరువాత , ఫైనల్‌గా ఏమిచెబుతారో చెప్పనివ్వండి . వారు ఇంకా ఫైనల్‌గా చెప్పలేదు . మీరు విన్న తరువాత చెప్పండి.

మ.1.30

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం యొక్క నిర్ణయాన్ని తమరి ద్వారా చాలా స్పష్టంగా గౌరవ సభ్యులకు చెప్పడం జరిగింది. మళ్లీ ఆ అంశం గురించి వారు అడిగినపుడు గౌరవ హోం మంత్రి గారు చెప్పడం జరిగింది, మళ్లీ మరొకసారి తమ ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వారికి ముందే కొన్ని అనుమానాలు వున్నాయి కాబట్టి, ఏ శాఖలో పొరపాటు జరిగిందో, ఆ శాఖ అధికారులచేత విచారణ చేయిస్తే, న్యాయం జరగదని అనుమానం వ్యక్తం చేసారు కాబట్టి ఆ శాఖకు సంబంధించని ఒక సీనియర్, ఎఫిషియంట్, ఎమినెంట్ ఐఎఎస్ ఆఫీసర్ చేత ఎంక్వైరీ చేయిస్తాము. దానికి టైమ్ బౌండ్ ఫిక్స్ చేసి, పూర్తి నివేదిక త్వరలోనే తెప్పించుకుని, అందులో ఎవరు తప్పు చేసినా కాని, వ్యాపారస్తులు తప్పు చేసినా, రాజకీయ నాయకులు ఎవరు తప్పు చేసినా, అధికారులు తప్పు చేసినా ప్రతి ఒక్కరి మీదా, ఏ ఒక్కరినీ వదిలిపెట్టకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. జుడిషియల్ ఎంక్వైరీ కాని, హౌజ్ కమిటీకి కాని పట్టు పట్టవద్దని ప్రతిపక్షాలను కోరుకుంటున్నాను.

MR. CHAIRMAN (Addressing the opposition earlier) : The Honourable Minister said that the honest and eminent Officers will be appointed. ఆ తరువాత టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి రిపోర్టు తెప్పించుకుంటామని చెప్పారు. Let's examine all these things. Let's not create any chaos. You are a Senior Member.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : ఇంతకు ముందు ఎపిఐఐసికి చాలా ఎఫిషియంట్ ఆఫీసర్స్‌ను వేసుకున్నారు, తరువాత మార్చుకున్నారు. వేరే గత్యంతరమే లేదు. సిబిఐ ఎంక్వైరీ కావాలని వారి కొలీగ్స్ అడుగుతున్నారు. వారు ఎంత ఎమినెంట్ అనేది వారు ప్రూవ్ చేసుకోవాలి. That they have to prove, but not us. మాకు సంబంధించినంత వరకూ రైతాంగానికి అన్యాయం జరిగిందని అనుకున్నాము, ఫైట్ చేయడానికి సిద్ధపడ్డాము. కాని వారు పదే పదే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా చెబుతున్నారు. అదేదో ఈ సభను నడపనీయకుండా మేము అడ్డు పడుతున్నట్లుగా మాట్లాడుతున్నారు. మాకు మీరంటే చాలా గౌరవం వుంది.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : సర్, పువ్వాడ నాగేశ్వర రావు గారు చాలా సీనియర్ సభ్యులు, వారంటే మాకు చాలా గౌరవం వుంది. కాని వారు అన్న ఆ మాటను విత్‌డ్రా చేసుకోవాలి. మన జిల్లాలలో వేలాది హెక్టార్లలలో ఇబ్బంది వుంది. కాని మీరు దయ్యాలని అనడం కరెక్ట్ కాదు. మీరు ఇట్లా మాట్లాడడం సరియైంది కాదు.

SRI PUVVADA NAGESHWARA RAO: I do agree. That's why, yesterday, we have discussed it Sir. మీరు లీనియన్స్ తీసుకుంటున్నారు. మాకు చాతకాదని అనుకొంటున్నారు. పదే పదే ఈ అంశానికి సంబంధించి మా స్టాండ్ మేము చెప్పాము. మాకు కొన్ని రిజర్వేషన్లు వున్నాయని చెప్పాము. పదే పదే చెప్పినా సరే, వారు పంతాలకు, పట్టింపులకు పోతున్నారు. కమిటీ వేస్తే మంచిదని మా అభిప్రాయం . అప్పుడూ అదే అభిప్రాయంతో వున్నాము, ఇప్పుడూ అదే అభిప్రాయంతో వున్నాము. మీరు సభను వాయిదా వేస్తే వేయండి, అది మీ చేతుల్లోనే వుంది కదా! మేము వెల్‌లోకి వస్తామని కూడా చెప్పలేదు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : సర్, పెద్దలు, ప్రతిపక్షనాయకులు నాగేశ్వరరావు గారన్నా, ఇతర ప్రతిపక్ష నాయకులన్నా ఇక్కడ ప్రభుత్వంలో వున్న ప్రతి ఒక్కరికీ చాలా గౌరవం వుంది. వారు మాట్లాడేటపుడు మంత్రులు మధ్యలో మాట్లాడుతున్నారంటే దానిని సరి చేసి వారికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం జరిగింది. నాగేశ్వరరావు గారు మాట్లాడినపుడు మేమందరమూ కూర్చుని వున్నాము. అధికారులు ఎవరెవరిని ఎట్లెట్లా వేస్తారని అన్నారు. అది ఇప్పుడు సభలో అప్రస్తుతం. కాని ఒక్క విషయం నేను మనవి చేయదలచుకున్నాను. రాష్ట్రంలో వున్న అధికారులు ప్రభుత్వంలో భాగస్వాములు. మాతో సమానంగా వుంటూ, చట్టాలను నిబంధనలనూ రూపొందించి ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. ఈ ఉమ్మడి బాధ్యతలో వారూ వున్నారు, మేమూ వున్నాము.

అందుకని అధికారులను డిగ్రేడ్ చేసేటట్లుగా, వారి మనస్సులను నొప్పించేటట్లుగా మాట్లాడడం సరికాదని నేను అభిప్రాయ పడుతున్నాను. ఇది పెద్దల సభ. ఈ సభలో మనం అధికారులను చిన్నపుచ్చడం సరియైన విధానం కాదు. భవిష్యత్తులో ఇటువంటి మాటలు మాట్లాడకుండా వుంటే బాగుంటుందని మనవి చేస్తూ, వారు ఇప్పుడు మాట్లాడిన మాటలను రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను.

వారు మాట్లాడింది సామెతే అయినప్పటికీ ఈవాళ దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ' అని చెప్పారు. ఈరోజు వారు మమ్మల్ని దయ్యాలతో, భూతాలతో పోలుస్తున్నారు. ఇంకా పెద్ద పెద్ద మాటలు మాట్లాడవచ్చు. ప్రభుత్వంలో వున్నపుడు మేము ఓర్పుతో వుండాలి కాబట్టి వున్నాము, మేము చాలా స్పష్టంగా మా విధానాలు, ఆలోచనల గురించి మీకు చెప్పాము. చెప్పకుండా ఇందులో దాపరికం ఏమీ లేదు. మా దగ్గర ఏ రికార్డు వుందో, మీ దగ్గరా అదే రికార్డు వుంది. ఉంది కాబట్టే మీరు మాట్లాడుతున్నారు. మేము చాలా స్పష్టంగా ఉన్నది వున్నట్లుగా చెప్పాము,

మీకు ఇంకా అనుమానాలు వుంటే, ఎఫీషియంట్, ఎమినెంట్ ఐఎఎస్ అధికారి చేత ఎంక్వైరీ చేయించి రిపోర్టు తెప్పిస్తామని చెప్పాము. దానికి మీరు తృప్తి చెందకపోతే మీ ఆలోచన ప్రకారం మీరు చేయవచ్చు కాని ప్రభుత్వాన్ని ఉద్దేశించి వేరే పదజాలం వాడడం మంచిది కాదు. అటువంటివి వచ్చినపుడు ఇటువంటి రియాక్షన్లు వుంటాయి. దాడి వీరభద్రరావు గారు

మాట్లాడుతూ వుంటే మా మిత్రులు నాగేందర్ గారు ఏదో మాట్లాడారని ఆయన కోపపడ్డారు. ఆయన అట్లా కోపపడినప్పటికీ మేము దానికి రియాక్ట్ కావడం లేదు. ఆ విధంగా మాట్లాడినపుడు మేము కూడా మానవ మాత్రులమే కదా అని ఒక మాట జార వచ్చు. మాట జారితే ఈ సభలో మీకు కాని, మాకు కాని గౌరవం ఏముంటుంది ? ఈ సభ గౌరవం పెంచేలా మాట్లాడుకుందాం .

ఇక్కడ జరిగే చర్చలలో మేము చెప్పే సమాధానం మీకు నచ్చకపోతే మీకు చాలా మార్గాలు వున్నాయి. మీకుండే మార్గాలు మీకున్నాయి. ఎవరికుండే మార్గాలు వారికున్నాయి. ప్రభుత్వ పరంగా మేము చెప్పేది చాలా స్పష్టంగా వుంది. సమగ్ర దర్యాప్తు జరిపించి, నివేదిక వచ్చిన తరువాత యాక్షన్ తీసుకుంటాము. ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదు, వదిలిపెట్టాల్సిన అవసరం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదని మరొక్కసారి మనవి చేస్తున్నాను.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ చైర్మన్ : వారు చెప్పారు కదా! దాని మీద ఆలోచన చేయండి. Let's have a meeting point, not breaking point. ఎంతసేపూ వారిని ప్రిస్టేజ్‌కు పోవద్దని అన్నారు, మరి మీరు కూడా పోకండి. This is not the end and it is only the beginning. Let the game begin somewhere now onwards. మనకు డెలిబరేషన్లు జరిగాయి, they have also came forward. మనకు ఆనెస్ట్, ఎమినెంట్, ఎఫిషియంట్ ఆఫీసర్లు వున్నారు కదా. టైమ్ బౌండ్ పెట్టండని చెప్పాను. Let's agree with this and let's have really the elders' House. పెద్దల సభ అనిపించుకున్నారు అనే పేరు మనకు రానివ్వండి, మీరు మాగ్నానమస్‌గా వుండండి. I appeal to everyone of you all this side, that side and the Hon'ble Ministers, believe me, మనకు ఇంకా టెర్మ్ వుంది. నాకు కూడా మార్చి వరకూ వుంది. ఏమీ పరవాలేదు. కొంత ఆలోచన చేయండి. నా అపీల్‌ను దృష్టిలో వుంచుకోండి. It is a Secondary House. నేను మరొకసారి అపీల్ చేస్తున్నాను. While appointing the Officers, they will talk to you also, Ministers and Home Minister are also there. హోమ్ మినిస్టర్ గారు చాలా ఎలాబొరేటెడ్ రిప్లయ్ ఇచ్చారు. గవర్నమెంట్ కూడా కొత్తగా వచ్చింది, గివ్‌ది ఛాన్స్. కొంత బ్రీథింగ్ టైమ్ ఇవ్వండి. You are giving breathing to so many people, why not to the Government?

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, చాలా సార్లు మనకు సమావేశాలు జరిగాయి. మేము అనేక సందర్భాలలో హౌజ్ కమిటీ వేయమని గవర్నమెంటును అడగడం జరిగింది. కాని ఎప్పుడూ ఇంత పట్టుదలగా హౌజ్ కమిటీ కావాలని అడగలేదు.

1.40 pm

MR. CHAIRMAN: I have also argued for you. దీంట్లో రహస్యం ఏమీ లేదు. మన హౌజ్ చాలా ట్రాన్స్‌పరెంట్. నా ఛేంబర్‌లో డిస్కషన్ జరిగేటప్పుడు మెంబర్స్, నాన్ మెంబర్స్ ఉంటారు. మనం ఓపెన్‌గా మాట్లాడుకుంటాము. మీకు తెలుసు. కాబట్టి అట్లాంటిది ఏమీ లేదు.

శ్రీ దాడి వీరభద్ర రావు : అందుకనే లాస్ట్ టైం తమరు కూడా సజెస్ట్ చేశారు. ఇటువంటి ఇష్యూస్ పై ఎలాబరేట్‌గా డిస్కస్ చేయాలంటే స్టాండింగ్ కమిటీస్ అవసరం. అలాంటివి ఉంటే ఎలాబరేట్‌గా డిస్కస్ చేయడానికి అవకాశం ఉంటుందని ఆరోజు ప్రతిపాదన చేయడం జరిగింది. పార్లమెంట్‌లో కూడా అవి ఉన్నాయి. ఇక్కడ అవీ లేవు, ఇవీ లేవు. ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతోంది. ఇక్కడ చర్చిస్తున్నాము, చర్చించిన తరువాత బయటకి వెళ్తున్నాము. ప్రజలు మన గురించి ఏమనుకుంటారు సార్? ఈ చర్చలు దేని కోసం, ఈ చర్చల తాలుకా ఫలితాలు ఏమైనా ఉన్నాయా? వీళ్లు అరిచారు, వాళ్లు కేకలు వేశారు, వాళ్లను పొమ్మన్నారు, వాళ్లు పోయారు, మేము వాకవుట్ చేసాము. ఇంతేనా?

మిస్టర్ ఛైర్మన్ : అవన్నీ రావద్దనే నా ఆవేదన. మీరు కూడా ఈ అంశం పైన నాతో అగ్రీ అవ్వండి.

శ్రీ దాడి వీరభద్ర రావు : ఇది పెద్దల సభ కాబట్టి, పెద్దల సభలో ఉండే సభ్యులని నమ్మండి. మీరు నిజంగా ట్రాన్స్‌పరెంట్‌గా ఉందామనుకుంటే, మా ప్రభుత్వం ఇందులో సరైన చర్య తీసుకోదలచుకుంది అని మీరు అనుకుంటే ఎవరో సీనియర్ ఆఫీసర్ చేత ఎంక్వయిరీ కాదు, హౌజ్ కమిటీ వేయండి. ప్రభుత్వ యంత్రాంగం విఫలమయ్యింది. అటు పోలీస్ యంత్రంగాం, ఇటు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ విఫలమయ్యింది. దానివల్లే కదా ఇక్కడికి రావడం జరిగింది. కాబట్టి ఆ వ్యవస్థ మీద మనం డిపెండ్ అవ్వవద్దు. కాబట్టి let us go for House Committee. హౌజ్ కమిటీ వేస్తేనే, దీనికి పరిష్కారం దొరుకుతుంది. దయచేసి, ప్రభుత్వాన్ని హౌజ్ కమిటీ వేయడానికి ముందుకు రావలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వానికి మేము సహకరిస్తాము. హౌజ్ కమిటీ వేయండి. హౌజ్ కమిటీ ఇచ్చే రిపోర్ట్‌ను స్వీకరించండి. అందులోని నిజానిజాలను గమనించండి. House Committee will come into rescue to help you. మేము సహాయం చేస్తామని అంటున్నాము. మీ సహాయం మాకు అక్కరలేదంటే ఎట్లా? వేరే కమిటీలను మేము అడగలేదు. ఈ ఒక్క కమిటీని అడుగుతున్నాము. ఎందుకు జంకుతున్నారు మీరు?

MR. CHAIRMAN: No discussion. I am not allowing anybody. మీరు ఒప్పుకుంటే ఒప్పుకోండి. ఒక ఫైనల్ సజెషన్ ఇచ్చారు. వాళ్లు ఈ విధంగా చేస్తామని ఒక ప్రపోజల్‌తో వచ్చారు. దాని పైన మీరు ఆలోచించుకోండి.

శ్రీ దాడి వీరభద్రరావు : ప్రభుత్వ నిర్ణయాన్ని మేము అంగీకరించడం లేదు. We still insist. హౌజ్ కమిటీ వేయాలి. రాష్ట్ర రైతుల ప్రయోజనాల నిమిత్తం ఈ హౌస్ కమిటీ వేయవలసిందే!

MR. CHAIRMAN: Now, discussion on Agricultre.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు " we want House Committee, we want House Committee" అంటూ నినాదాలు చే స్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

The House is adjourned to meet again at 10.00 AM on Monday the 13th December, 2010.

(The House then adjourned at 1.44 PM to meet again at 10.00 AM on Monday the 13th December, 2010)